తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక


ఫిబ్రవరి -2024

వెల: ₹20



యండమూరి వీరేంద్రనాథ్, యర్రంశెట్టి సాయి

**కొంగుచాటు కృష్ణుడు** సీరియల్ ప్రారంభం!



# తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం 2024 సందర్భంగా కార్టూన్ పోటీలు

**శ్రీ తలిశెట్టిరామారావు జయంతి మే,20,**
**తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం సందర్భంగా**

డా॥ కె.వి.రమణగారి ఆశీస్సులతో
హాస్యానందం నిర్వహిస్తున్న
ఈ కార్టూన్ పోటీలో
మన కార్టూనిస్ట్‌లు పాల్గొని
విజయవంతం చేయాలని కోరుతూ...

| | | |
|---|---|---|
| మొదటి బహుమతి | - ₹ 10,000/- | + ప్రశంసా పత్రం |
| రెండవ బహుమతి | - ₹ 6,000/- | + ప్రశంసా పత్రం |
| మూడవ బహుమతి | - ₹ 4,000/- | + ప్రశంసా పత్రం |
| విశిష్ట బహుమతులు (20) | - ₹ 1,000/- | + ప్రశంసా పత్రం |

**నిబంధనలు:**
- సబ్జెక్ట్ మీ ఇష్టమే
- అశ్లీల కార్టూన్లు పంపవద్దు.
- ఒకరు 4 కార్టూన్లు మాత్రమే పంపాలి
- కార్టూన్ అటాచ్ చేసేటప్పుడు మీ పేరు, ఫోన్ నెంబరు రాయాలి
- ఫలితాలు హాస్యానందం మే,2024 సంచికలో ప్రచురించబడుతుంది.




## శేఖర్ అవార్డు- 2024

ప్రముఖ కార్టూనిస్ట్
శ్రీ శేఖర్ పేరిట నిర్వహిస్తున్న
**శేఖర్ అవార్డు 2024**
కార్టూన్ పోటీకి
**'విదేశీ మోజులు'**
అనే అంశంతో
కార్టూన్లు ఆహ్వానిస్తున్నాం!

**10,000 రూపాయల పురస్కారం**
ప్రశంసాపత్రం.

## బాపురమణ కార్టూన్ పురస్కారం-2024

ఏ మీడియాలోనైనా
మీరు వేసిన కార్టూన్లోంచి
మీకు బాగా నచ్చిన కార్టూన్
ఒక్కటంటే ఒక్కటి పంపిస్తే వాటిల్లో ఒక దానికి
బాపు రమణ పురస్కారం ఇస్తూ
సన్మానించాలని నిర్ణయించాం!

**8,000 రూపాయల పురస్కారం**
ప్రశంసాపత్రం.



## బ్నిమ్మానంద పురస్కారం- 2024

కార్టూనిస్టులను ప్రోత్సహించాలనే
సంకల్పంతో
ప్రముఖ కవి,రచయిత,కార్టూనిస్టు
కళారత్న శ్రీబ్నింగారు
ఈ పోటీని నిర్వహిస్తున్నారు.
**2000 చొప్పున మూడు బహుమతులు...**
ఇంకా ప్రశంసా పత్రం!

**6,000 రూపాయల పురస్కారం**
ప్రశంసాపత్రం.

**గమనిక:** మీరు పంపే కార్టూన్లు ఏ పోటీకి అనేది స్పష్టంగా రాయాలి!

**కార్టూన్లు మాకు చేరవలసిన ఆఖరి తేదీ 1, ఏప్రియల్, 2024**

కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపవలెను- hasyanandampoteelu@gmail.com

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక
జీ'వనం'లో నవ్వు నవ వసంతం

# హాస్యానందం

ఫిబ్రవరి-2024
21వ సంవత్సరం
236 వ సంచిక

ముఖచిత్రం: నవ్వు... ముఖానికే ఆభరణం!

*Publisher& Editor-*
*Ramu.P*

*Full Pillar* : Bnim
*Cartoon Feature Editor*: Bachi

*Creative Team*
Dr. K.Ramakrishna
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar
Dayakar, Gandhi, Nagisetty,
GopalKrishna
Sangram, Krishna
Bomman

*D.T.P*: P. Ramalakshmi,
9440304993

*Digital Media Director:*
Surya

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Dr.V.V.Rama Kumar
Gudibandi Venkata Reddy

*Prize Sponsers*
K.V.V.Satyanarayana,
*Cartonist* JSR
K.Sundaresayya &
Satyavathi
Md.Raj Mohammed
G.Venkat Reddy
NCCF

సంవత్సర చందా-రూ.300/-
(పోస్టల్ చార్జీలతో)


2 సంవత్సరాల చందా-రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)

జీవిత చందా-
రూ.5000/-లు

email:
**hasyanandam.mag@gmail.com**
web:
**www. hasyanandam.com**

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
**Risingsun News Agency**
Abids, Hyderabad. Cell. 9666680857.



గమనిక:
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది అభిమతం కాదు. ఇందులో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

Smile in Every Page...Satisfaction in Every Smile

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...

యండమూరి వీరేంద్రనాథ్, యర్రంశెట్టి శాయి
**కొంగుచాటు కృష్ణుడు** సీరియల్ ప్రారంభం! **12**

శ్రీగుదిబండి వెంకట రెడ్డి గారు నిర్వహించిన కార్టూన్ పోటీ ఫలితాలు **10**





## కథలు


| | | |
|---|---|---|
| బుర్రపాడు చేసే కథ | -గంగాధర్ వడ్లమన్నాటి | -22 |
| 'సుందర' నీవంట దివ్య స్వరూపము... | -ఎన్.డి.ఎస్.వి.నాగేశ్వరరావు | -28 |
| పరిమళ కోసం నా ప్రేమ పాట్లు | - నల్లపాటి సురేంద్ర | -34 |
| స్నేహితుడి శాపం | -దమ్మవళం శ్రీనివాస్ | -40 |


## శీర్షికలు


| | | |
|---|---|---|
| ఈనెల ప్రోత్సాహక బహుమతులు | | -8 |
| తెలుగా మజాకా?! | -డాక్టర్ కప్పగంతు రామకృష్ణ | -18 |
| వాక్చిత్రం | -సుధామ | -20 |
| నవ్వులాట | -గాంధీ మనోహర్ | -30 |
| స్మైల్ స్టార్స్ | -నందు | -26 |
| తర్కారావు కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -45 |
| పదానందం | -పోపూరి విశ్వనాథ్ | -58 |


## ప్రత్యేకాలు


| | | |
|---|---|---|
| సినిమా సిత్రాలు | -సుభాని | -9 |
| 'శ్రీమతి గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ విజేతలకు బహుమతుల' ప్రదాన మహోత్సవం | | -17 |
| మోడ్రన్ ప్రేమలు | -చక్రవర్తి, శేఖర్, శర్మ, పద్మ | -24,43 |
| మాట తెచ్చిన తంట | -దయాకర్ | -32 |
| కార్టూన్ ప్రదర్శనలు | | -39 |


## సీరియల్


| | | |
|---|---|---|
| ఇందు చందు-నవ్వులవిందు | -కంద్లకుంట శరత్‌చంద్ర | -46 |




## కార్టూన్ శీర్షికలు


| | | |
|---|---|---|
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -14 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -15 |
| చిలిపి చిలుకలు | -మురళీధర్ | -25 |
| కోర్టూన్లు | -బాచి | -31 |
| ఈ నెల దినం | -రామ్‌శేషు | -35 |
| డబుల్ ధమాకా | -లేపాక్షి | -29 |
| హాస్యబ్రహ్మలు | -అంతోటి ప్రభాకర్ | -37 |
| నెలనెలా వెన్నెల | | -44 |
| క.కా.క.క | -బాచి | -49 |


## ఈ సంచికలో కార్టూనిస్ట్‌లు

- జయదేవ్
- సరసి
- రామకృష్ణ
- సుభాని
- మురళీధర్
- లేపాక్షి
- గాంధీ
- బాచి
- నందు
- డేవిడ్
- భాను
- దయాకర్
- నాగిశెట్టి
- రామ్‌శేషు
- శర్మ
- సుబ్బు
- కృష్ణ
- జీవీఎన్
- అరుణ్
- శేఖర్
- కామేష్
- సౌమ్య
- బసవేశ్వర్
- చక్రవర్తి
- క్రిప్
- గౌతమ్
- వాడ్రేవు
- పద్మ
- శ్రీ
- తోపల్లి ఆనంద్
- దొరశ్రీ
- టి.ఆర్.బాబు
- జాకీర్
- సురేష్
- శ్రీధర్
- శేఖర్‌బాబు
- సురేంద్ర
- సునీల్
- టి.భాస్కర్
- మణి



హాయ్... హాసందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు సన్నిహితులకు హాస్యాభివందనాలు!**

జీవితం చాలా విలువైనది... క్షణకాలంలో మారిపోయేది కూడా!...

కానీ ఆ మారిపోయే 'క్షణం' మన చేతులారా చేసుకునేది కాకూడదు కదా?


ఏదైనా సంఘటన జరిగినప్పుడు తప్పొప్పులు అటుంచితే మూల్యం చెల్లించాల్సింది మాత్రం మనమే! 'హెల్మెట్ పెట్టుకోండి...సీట్ బెల్ట్ పెట్టుకోండి...మాస్క్ పెట్టుకోండి..' ఈ మాటలన్నీ మన కోసమే, మన రక్షణ కోసమే... అన్న విషయం చాలామంది పట్టించుకోరు. రోడ్డు మీద ట్రాఫిక్ పోలీస్ కనిపిస్తే సందులు గొందులు వెతుక్కుంటూ తప్పించుకునే మనం రోడ్డు మీద తగిన జాగ్రత్తలు తీసుకోక పోతే అకస్మాత్తుగా జరిగే 'ప్రమాదం' నుండి తప్పిచుకోలేము. రోడ్డు మీదకు వచ్చామంటే తగిన జాగ్రత్తలు తీసుకోవటం చాలా అవసరం. అవి మన రక్షణ కోసమే అని గ్రహించాలి.
జరగకూడనివి జరిగితే మన కోసం ఎదురుచూసే మన కుటుంబం పరిస్థితి ఏమిటీ? రోడ్డు మీద అందరం 'నాకేమీ కాదులే' అనుకునే వాహనాల మీద ప్రయాణం చేస్తుంటాం! దురదృష్టవశాత్తు ఎదుటివాని నిర్లక్ష్యం వలన కూడా ఏమైనా జరిగితే... మనం పాటించే 'ఈ' జాగ్రత్తల వలన మన ప్రాణాలు కాపాదుకునేవాళ్ళమౌతాము.
ఆ మధ్య ఒక ప్రముఖ నటుని ఇంట రెండు రోడ్డు ప్రమాదాలు జరిగి... తరువాత వచ్చిన అతని సినిమాల ముందు 'ప్రయాణాల్లో' జాగ్రత్త' అని ప్రకటన మనం చూస్తూనే ఉన్నాం! సినిమాల విషయానికొచ్చాం కాబట్టి... పొగత్రాగకండి...మద్యం సేవించకండి అని ప్రకటన చూస్తుంటాం... నిజంగా ఇవి హాస్యాస్పందంగా ఉండే ప్రకటన. ఎందుకంటే 'పొగ' గురించి నాలుగు, ఐదు సంఘటనలు చెప్పే ఈ 'వ్యవస్థ', 'మద్యం' గురించి ఎందుకు చర్చించటం లేదు?... మద్యం వలన జరిగే పరిణామాలు ఎందుకు చూపించటం లేదు?!

కాబట్టి మన జాగ్రత్తలు మనమే తీసుకోవాలి! ఎవరు మంచి చెప్పినా మనకోసమేనని గుర్తెరిగి ప్రవర్తించాలి! ఇక 'మాస్క్'... 'కరోనా' వలన ఏర్పడిన ఈ 'జాగ్రత్త'... జాగ్రత్త పడే వారిలో ఇప్పుడు ఇది ఒక భాగమైపోయింది.ఇది కరోనా కోసమే కాదు.. ప్రస్తుత 'కాలుష్యం' దృష్ట్యా కూడా 'సురక్షిత'మైనది.

ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అన్నీ తీసుకొని... విలువైన మన జీవితాల్ని ఆనందమయం చేద్దాం!

అందరూ హాయిగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ.....

## రీసౌండ్



**✦ కె.వి.రాజేశ్వరరావు, చెన్నై**

**జ**నవరి హాస్యానందం పత్రిక చాలా బాగుంది. ముఖ్యంగా... 'హౌస్ హస్బెండ్' కథ చాలా బాగుంది. భార్యాభర్తల అనుబంధం గురించి, మోడ్రన్ 'భార్య' ఆలోచనని ఎలాంటి కృతకం లేకుండా చేసిన విశ్లేషణ సూపర్. అలాగే ఈ సంచికలో కథ లన్నీ వేటికవే బాగున్నాయి. మధ్య పేజీలో ఇచ్చిన క్యాలెండర్ చాలా బాగుంది. ధన్యవాదాలు.

**✦ పి.వి. శ్రీనివాస్ శ్రీలేఖ, సికింద్రాబాద్**

**హా**స్యభూషణం, సంపద, కలికితురాయి... హాస్యానందం పత్రిక. తెలుగా మజాకా (రామకృష్ణ రచన) ద్వారా ఎన్నోవిషయాలు తెలుసుకుంటున్నాం. 2024 క్యాలండర్ ఇచ్చే ఉపయోగకరమైన మంచి ఆలోచనకు సంపాదకులకు-మొత్తం బృందానికి శతకోటి ధన్యవాదాలు. సిటీలో సంక్రాంతి సంబరం (శరత్‌చంద్రగారి రచన) సంబరంగా ఉన్నది. హాస్యవినోదంతో పాటు సంక్రాంతి సంస్కృతి-సంప్రదాయాలు-సంబరాలు పునరావృత్తం అయ్యాయి. ఒలంపిక్స్ ఐదు వృత్తాలలో (సర్కిల్స్‌లో) ఒక దానిని ఒక బాలుడు కార్ -టైర్‌లా ఆడుకోవటం... చాకితం-హాస్యం రెండూ కలిగాయి. కొసమెరుపు కామాక్షి (జనార్ధన రావుగారి రచన) సమస్యల- పరిష్కార రూపేణ సాగిన తమాషా కథ. నిజంగా జీవితంలో అందరికీ ఇలాంటి మనుషులు ఎదురు అవుతారు ఒక్కసారి అయినా. ఒక చేప కథ (ఆంజనేయులు) నవ్వించింది. బెంగాల్‌లో అందరూ చేపలు తింటారని తెలిపింది.

**✦ బి.మణిమేఖల, బెంగళూరు**

**హా**స్యానందం, కొత్త సంవత్సరంలో కొత్తగా మా ముందుకొచ్చింది. ఈ సంచికలో కథలు, కార్టూన్లు అన్నీ నవ్వించడంలో సఫలీకృతమయ్యాయనే చెప్పాలి. మధ్యపేజీలో ఇచ్చిన బుజ్జి క్యాలెండర్ చాలా బాగుంది. ముఖ్యంగా తిథులతో ఇవ్వటం ప్రశంసనీయం! ఇక ప్రతినెలా ప్రచురిస్తున్న తెలుగు పొరపాట్లు గురించిన వ్యాసాలు... మేము తెలుగులో చేస్తున్న తప్పులను సరిదిద్దుకునేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంది. రచయిత రామకృష్ణగారికి ధన్యవాదాలు. ప్రతినెలా పత్రికని సర్వాంగ సుందరంగా వెలువరుస్తున్న మీ శ్రద్ధకి మా అభినందనలు.

**✦ టి.శ్యామ్రావు,కాకినాడ**

**పు**ట్టిన్రోజు సందర్భంగా కార్టూనిస్టులకు బహుమతులు ఇవ్వటం ఒక కొత్త ప్రక్రియ. హాస్యానందం కార్టూనిస్టులను ఇలాంటి కొత్త మార్గాలలో ప్రోత్సహించేందుకు ముందుంటుంది! శ్రీమతి పాలపర్తి సంధ్యారాణి గారికి అభినందనలు.

---

హాస్యానందం సౌజన్యంతో నిర్వహిస్తున్న

# NCCF

**(North Coastal Andhra Cartoonists Forum )**

**విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో**

**కార్టూన్ల పోటీ 2024**

క్రోధినామ సంవత్సర ఉగాది సందర్భంగా జాతీయస్థాయి కార్టూన్ పోటీలు NCCF వారు నిర్వహిస్తున్నారు.

**అత్యుత్తమమైన 5 కార్టూన్లకు ఒక్కోదానికి రూ 1000/- చొప్పున నగదు బహుమతులు.**

**&**

**ఉత్తమమైన 30 కార్టూన్లకు రూ 200/- చొప్పున బహుమతులు.**

**నిబంధనలు:**

- ✦ దేశవిదేశాల్లోనున్న తెలుగుకార్టూనిస్టులందరూ పాల్గొనవచ్చును.
- ✦ ప్రతీ కార్టూనిస్టు మూడు కార్టూన్ల వరకు పంపవచ్చును
- ✦ A4 సైజులో 300dpi లో jpg / jpeg ఫైల్ ఫార్మాట్‌లో కలర్‌లోగానీ/ బ్లాక్ అండ్ వైట్ లో గానీ వేసిపంపాలి.
- ✦ మీకు నచ్చిన సబ్జెక్టుపై వినూత్నంగా వేసిన నవ్వించే కార్టూన్లను మాత్రమే పంపండి. కేప్షన్ లెస్ కార్టూన్లకు ప్రాధాన్యత ఉంటుంది.
- ✦ బహుమతి పొందిన 35 (5+30) కార్టూన్లు ఏప్రిల్2024 హాస్యానందం సంచికలో ప్రచురించబడతాయి.

**మీ కార్టూన్లను 20-2-2024 తేదీ లోగా ఈ క్రింది ఈ మెయిల్ కు పంపవలెను.**

**nccfvisakhapatnam@gmail.com**

ఇతర వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

**టి.ఆర్.బాబు- 9440561425, లాల్- 9247783307**



హాస్యానందంకు అత్యంత ఆప్తులు, సహృదయశీలి

**డా॥ కె.వి. రమణ గారు,**

ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ వేంకటేశ్వరుణ్ణి ప్రార్థిస్తూ...


**హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు!**

# ఈ నెల ప్రోత్సాహక బహుమతులు

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో
ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి కొన్ని మంచి కార్టూన్లకు
**ఇచ్చే ప్రోత్సాహక బహుమతులు.**



కార్టూన్ ఇష్టులు
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
**ఈ కార్టూన్‌కి రూ.1000/-లు**
బహుమతిగా ఇస్తున్నారు.





కార్టూనిస్ట్
**శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.








**శ్రీకుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.



కార్టూనిస్ట్
**ఎమ్.డి. రాజ్ మహమ్మద్ గారు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.









# సినిమా సిత్రాలు

Subhani




## డా॥కె.వి.రమణ, ఐ.ఎ.ఎస్(రి) ఆశీస్సులతో
## శ్రీ గుదిబండి వెంకట రెడ్డి గారు, హాస్యానందం సౌజన్యంతో
## నిర్వహించిన కార్టూన్ పోటీ ఫలితాలు



**న్యాయనిర్ణేత: శ్రీ జయదేవ్**

**డా.కె.వి.రమణగారి ఆశీస్సులతో, శ్రీ గుదిబండ వెంకటరెడ్డి గారు,** హాస్యానందం సౌజన్యంతో నిర్వహించిన కార్టూన్ పోటీకి మొత్తం 152 కార్టూన్లు ఎంట్రీలుగా వచ్చాయి.

అన్ని కార్టూన్లు బాగున్నా, వాటిల్లో పది కార్టూన్లు మాత్రమే బహుమతులకు ఎంపిక చేయడం జరిగింది.

కార్టునిస్టులు ఎంచుకున్న సబ్జెక్టులు కొన్ని పాతవీ, కొన్ని కొత్తవీ వున్నాయి. వాటిల్లో కొన్ని వ్యాఖ్య రహిత కార్టూన్లు ప్రత్యేకత సంతరించుకున్నాయి.

ఎంట్రీలలో కొన్ని నేటి ట్రెండ్‌కి తగినవిగా వుండగా, చాలా వరకు కార్టూన్లు సందేశాత్మకంగా వున్నాయనిపించింది.

ఈ సందర్భంగా కార్టూనిస్టులకి ఒక చిన్న మనవి, దేవుళ్ళ మీద, ఋషులూ, మునుల మీదా కార్టూన్లు గీయడం తగ్గించాలి.


ఈ పోటీ ద్వారా తెలుగు కార్టూనిస్టులను ప్రోత్సహిస్తున్న నిర్వాహకులకూ, ముఖ్యంగా హాస్యానందం ఎడిటర్ రాముగారికీ నా అభినందనలు తెలుపుతూ, పోటీలో పాల్గొన్న అందరు కార్టూనిస్ట్ మిత్రులకూ నా ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను.

**తెలుగు కార్టూన్ వర్ధిల్లుగాక.**

**-జయదేవ్, కార్టూనిస్ట్.**




## ఒకో కార్టూన్‌కి 1000 రూపాయలు చొప్పున 10 బహుమతులు





























ఆహ్వానము

డా॥కె.వి.రమణ, ఐ.ఎ.ఎస్(రి) ఆశీస్సులతో
శ్రీ గుదిబండి వెంకట రెడ్డిగారు, హాస్యానందం సౌజన్యంతో
నిర్వహించిన కార్టూన్ పోటీలో విజేతలకు
బహుమతి ప్రదానోత్సవం!

12-02-2024, సోమవారం
సాయంకాలం 6 గంటలకు

పోటీలకు వచ్చిన కార్టూన్లతో రూపొందించిన
కార్టూన్ల సంకలనం- ఎంటీట్రీ ఫన్ టూన్స్'
పుస్తక ఆవిష్కరణ



సీరియల్




# కొంగుచాటు కృష్ణుడు

కథ-కథనం



యండమూరి వీరేంద్రనాథ్
యర్రంశెట్టి శాయి



## ముందుమాట

**దా**దాపు 40 సంవత్సరాల క్రితం వ్రాసిన పుస్తకం ఇది. కామెడీ-కింగ్ రైటర్ యర్రంశెట్టి శాయికి ఈ కథ చెప్తే 'ఇద్దరం కలిసి రాద్దాం బ్రదర్' అన్నాడు. రెండేళ్ళ క్రితం ఈ పుస్తకం గురించి ఎవరో ప్రస్తావించినప్పుడు ఎంత వెతికినా ఎక్కడా అది దొరక లేదు. ప్రచురణకర్త కూడా ఎవరో తెలీదు. కథ కూడా పూర్తిగా మర్చిపోయాము. మేము ఈ పుస్తకం కోసం వెతుకుతున్నామని తెలిసి ఒక పాఠకురాలు శ్రమ కోర్చి ఈ పుస్తకం పంపారు.

దేవుళ్ళపై జోకులకి స్వతహాగా మేము వ్యతిరేకులం. ఒరిజినల్ వెర్షన్‌లో ఉన్న దేవలోకం జోకులు ఈ కొత్త ఎడిషన్లో కొన్ని తగ్గించాం. బ్రహ్మ, శివునిపై జోకులు ఇంద్రుడు, మన్మధులకి మార్చాము. మరి కొన్ని విశిష్ట పురాణ కథలని చేర్చాము. ఈ పుస్తకంలోని కొన్ని సంక్లిష్ట సమాసాలు, సొగసు యతి ప్రాసలు, అలంకారాలు, తెలుగు మరిచిపోతున్న యువతరం పాఠకులకు మన భాషలోని తీపిదనాన్ని తెలిపే ప్రయత్నాలు. కొన్ని చోట్ల కంచె దాటిన ద్వంద్వార్థాలు మరి కొందరి పాఠకులను ఆకట్టుకోవటం కోసం చేసిన యత్నాలు. అంతే తప్ప ఇది పాండిత్య ప్రకర్ష కాదు.

దేవుళ్ళు దెబ్బలాడుకోవడం అన్న అంశంగా గతంలో 'క్లాష్ ఆఫ్ టైటాన్స్' అని ఒక సినిమా వచ్చింది. ఈ పుస్తకంలో కథాంశం కూడా దాదాపు అలాంటిదే.

అప్పటి శైలి వేరు. ఇప్పటిది వేరు. ఈ పుస్తకంలో ఆ తేడా ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఈ పుస్తకం రచనలో చాలాభాగం శాయిదే. కొంత నేను వ్రాసాను. ఇక్కడో గమ్మత్తయిన విషయం ఏమిటంటే... గతంలో తెలుగు సాహిత్యంలో కొన్ని 'గొలుసు నవలలు' వచ్చాయి. ఒక రచయిత ఒక భాగం వ్రాసిన తరువాత మరొకరు, ఆపై ఇంకొకరు వ్రాసినవి. కానీ, ఒకే అధ్యాయంలో కొన్ని చాప్టర్లు ఒకరు, కొన్ని మరొకరు, వ్రాయటం నాకు తెలిసినంతలో ఇదే మొదటిది. Correct me if I am wrong.

-యండమూరి వీరేంద్రనాథ్

**దైవ బద్ధమైన హెచ్చరిక!**



**ఈ** పుస్తకాన్ని అనుమతి లేకుండా ఎవరైనా పి.డి.ఎఫ్ గా మార్చి... ఉచితంగా గానీ, డబ్బులకి గానీ అంతర్జాలంలో పెడితే, అలా పెట్టిన ఆర్నెల్ల లోపు వారి జెండర్ మారిపోద్ది. లేదా ఈ పుస్తకంలో సాత్వికరావుకి జరిగినట్టు ఆపరేషన్ జరుగుతుంది.

రచయితల కష్టాన్ని కక్కుర్తి పడి ఉచితంగా చదవాలనుకునే వారికి వ్యాపారంలో నష్టాలు, ఉద్యోగంలో కష్టాలు వస్తాయి. వివాహితులైతే అన్ని ఇంట్రెస్టులూ తగ్గిపోయి, కేవలం పని మీదే ఆసక్తి మిగులుతుంది. దాని వల్ల జీవితభాగస్వామికి చెప్పుకోవటానికి వీల్లేని దరిద్రమైన ఆసక్తులు పెరుగుతాయి. దాంతో సరిదిద్దుకోలేని గొడవలు వస్తాయి.

విద్యార్థులైతే పాతికేళ్ళకే రొమాంటిక్ ఫీల్ తగ్గిపోయి నిర్జీవమైపోతారు. అవివాహితులైతే పెదవులు లావుగా వాచిపోవడం, మధ్య వేలి మీద అసహ్యంగా దురద, బోర్లా పడుకోవటానికి వీలు లేకుండా నడుము నొప్పి, వెల్లకిలా పడుకోవటానికి వీల్లేకుండా గ్యాస్టిక్ ట్రబులు వస్తాయి. వివాహం జరగదు. జరిగినా ఫలితం ఉండదు. కాబట్టి... పుస్తకాన్ని 'కొని' చదివే అలవాటు చేసుకోండి. మీరు చదివిన తర్వాత మరో ఒకరికి ఇచ్చి చదివే అలవాటును పెంపొందించండి.

**ఉపోద్ఘాతం**

**రం**భ, ఊర్వశి, తిలోత్తమలు ముగ్గురూ కలిసి ప్రారంభించిన 'మన్మథా మెన్స్ బ్యూటీ పార్లర్' మూడు గెద్దాలూ, ఆరు ఫేషియల్స్‌గా విస్తరిస్తోంది.

రిసెప్షన్‌లో ఊర్వశి కూర్చుంటూ ఉండటంతో మొగాళ్ళు కిటకిటలాడారు. మూడు నెలలు తిరక్కుండానే దాని డిమాండు ముల్లోకాలూ దాటి పోయింది.

అప్పుడే ఆడవారి కోసం మరో బ్రాంచ్ ప్రారంభించారు. అక్కడ క్యాష్-కౌంటర్లో తన బాయ్-ఫ్రెండూ, గొప్ప అందగాడూ అయిన నలకూబరుడిని రంభ కూర్చోబెట్టటంతో దేవ కన్యలు క్యూ కట్టారు.

అందం త్రిగుణీకృతం చేసుకోవటానికి అతి లోక సుందరులైన అప్సరసలు కూడా వచ్చి వెళ్తూ ఉండటంతో ఆ బ్రాంచి కూడా అఖండ-7 సినిమాలా అద్భుతంగా నడుస్తోంది.

ఈ బ్రాంచీల వల్ల నష్టపోయింది విశ్వామిత్రుడు ఒక్కడే.

మేనక కూడా తన స్వంత క్లినిక్ ప్రారంభిస్తుందేమో అన్న భయంతో సగము దివ్యదృష్టి (అంటే – ఒక కన్ను) అటు పెట్టటంతో తపస్సు సరిగ్గా సాగటం లేదు.

ఆ రోజు మూడో బ్రాంచి ప్రారంభం.

దాంతో పాటూ, రెండో పార్లర్ ప్రారంభించి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా 'మేడ్ ఫర్ ఈచదర్' పోటీ. ఇలాంటి పోటీ పెట్టాలన్న ఆలోచన రంభది.

రంభది బిజినెస్ మైండ్! ఇంద్రసభలో నాట్యం చేస్తున్నప్పుడు కూడా... వ్యాపారం గురించే ఆలోచిస్తుంది.

"నువ్వు నేనూ – సగం సగం. పైన సగం- కింద సగం. తల నువ్వు, కాలు నేను... ఛాతి నువ్వు, కడుపు నేను!" అని ఇంద్రసభలో నాట్యం చేస్తుండగా ఆమెకు ఈ 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అన్న ఆలోచన వచ్చి, తన భాగా స్వాములకి ఈ ఆలోచన చెప్పింది.

ఈ పోటీలూ అవీ ఊర్వశికి పెద్దగా ఇష్టం లేదు.

"ఇప్పుడు పార్లర్ బ్రహ్మాండంగా నడుస్తోంది కదా! ఇంకా పోటీలు ఎందుకు?" అని అభ్యంతరం చెప్పింది.

అప్పుడామెకి రంభ లైఫ్-ఫిలాసఫీ వివరించింది:

"ఊర్వశీ! నీ పేరు మీద భూలోకంలో ఎన్నో హోటల్సూ, బార్లూ-రెస్టారెంట్లు ఉన్నాయి. నీ పేరు పెడితే పిల్లలు ఎగబడతారని తెలిస్తే, త్వరలోనే స్కూల్సూ, కాలేజీలూ కూడా నీ పేరు మీద వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు... అటువంటి నీకు, ఈ అనుమానం రావడం ఆశ్చర్యంగా ఉంది... రాజకీయాల్లోనూ, వ్యాపారంలోనూ 'ఇంకా ఎందుకు' అన్న ప్రశ్నే లేదు డియర్!... డబ్బుకీ, వ్యాపారానికీ, అధికార దాహానికీ చెలియలికట్ట లేదు. దేవుడి వ్యాపారమైనా సరే, అది బాగా సాగాలంటే ఏదో ఒక పండగ పేరు మీద ఆ దేవుడి పేరు నిరంతరం






ప్రజల నోళ్ళలో నానాలి! అన్ని మతాల వాళ్ళూ ప్రతి పండక్కీ ఏదో ఒక పేరు మీద ఉత్సవం... అన్ని కొత్త టి.వీ బ్రాండుల వాళ్ళూ ప్రతి నెలకీ ఒక లాటరీ... అన్ని జ్యూయలరీల వాళ్ళూ ప్రతి ఏడాదికీ ఒక అక్షయ తృతీయ సంబరాలు జరిపేది అందుకే కదా!... అంత వరకూ ఎందుకు? 'మన పక్కన అందమైన భార్యలున్నారు కదా? 'ఇంకా ఎందుకు' మనం ఈ జావళీ నాట్యాలు చూడటం?' అని మగ దేవతలు అనుకుని ఉంటే ఇంద్రసభలో మన ఉద్యోగాలు ఎప్పుడో ఊడేవి. అమ్మాయిలు కూడా '...ప్రకృతి ఇచ్చిన సహజ సౌందర్యాలు చాలు కదా 'ఇంకా ఎందుకు' అనుకొని ఉంటే, అక్కడ భూమ్మీద ఇన్ని బ్యూటీపార్లర్లూ, ఫేస్-లిఫ్ట్ బ్రాలూ, హిప్-లిఫ్ట్ క్రీములూ వచ్చి ఉండేవి కాదుగా!" అన్నది.

"అమ్మో! ఎప్పటికప్పుడు అమ్మాయిల కొత్త కొత్త ఫ్యాషన్లన్నీ భలే సేకరిస్తున్నవే" అంది తిలోత్తమ్మ.

అప్పటి వరకూ వారి సంభాషణ వింటూన్న ఊర్వశి కల్పించుకొని.... "అనవసర చర్చ మానేసి అసలు విషయానికి వస్తారా?" అన్నది విసుగ్గా.

ముగ్గురూ కాసేపు చర్చించుకుని, పోటీల నిర్వహణ చేపట్టాలన్న నిర్ణయానికి వచ్చిన తరువాత, ముఖ్య అతిథిగా ఎవరిని పిలవాలన్న చర్చ వచ్చింది.

"రాములవారిని పిలుద్దాం!..." అన్నది తిలోత్తమ.

"రాములవారా?" అంది రంభ మొహం అదోలా పెట్టి.

"అవును! 'మేడ్-ఫర్ ఈచ్ అదర్' కి సీతా రాముల కన్నా గొప్ప ఉదాహరణ లేదు కదా!"

"గాంధీగారు గొప్పవారే కానీ... చీరల షాపు ప్రారంభోత్సవానికి ఆయన్ని పిలుస్తే బాగోదు. అది ఖద్దర్ షాపైనా సరే, సిల్కు స్మితనే పిలవాలి!" అన్నది మేనక.

"మరి ఎవరిని పిలుద్దాం? నువ్వే చెప్పు?"

"మన్మధుడిని పిలుద్దాం!"

అర్ధరాత్రి ఇంటి బయట ఇంద్రుడిని కోడి రూపంలో చూసిన లెవెల్లో ఇద్దరు అతివలూ అదిరిపడి- "మన్మధుడినా?!!" అన్నారు ముక్త కంఠంతో.

"అవును! మన క్లినిక్ పేరు కూడా అదే కదా!"

ఊర్వశి ముక్తాయిస్తూ... "అవును. మేనక చెప్పిన మాట నిజమే! 'రతీ మన్మధుల రస రమ్య ప్రారంభం!...' అంటే జనాలు క్యూ కడతారు!" అంది.

"కానీ... ఆయన ఎక్కడ ఉంటారు?"

"మన నడుము వంపుల్లో!"

"అతిశయోక్తి చాలు కానీ, ఆయన బిజీగా ఉంటారేమో!"

"ఉండరు! ఒకప్పుడు ఉండేవారు. ఇప్పుడు నిశ్చయంగా ఉండరు. సాఫ్ట్-వేర్ ఉద్యోగాలు వచ్చిన తర్వాత ఆయనకు పూర్తిగా పని తగ్గిపోయింది".


✦✦✦

దేవలోకమంతా హడావుడిగా ఉంది.

'ఏ' కేటగిరి దేవుళ్ళు, బి క్లాస్ చిల్లర దేవతలు, గంధర్వులు... ఎవరి విభాగంలో వారు క్యూల్లో నిలబడ్డారు. ఎవరికి వారే బహుమతుల కోసం ఉవ్విళ్ళూరుతున్నారు.

మొత్తం ముప్ఫై బహుమతులు.

అవి ఎంత గొప్పవంటే, మొదటి బహుమతి



ఎంత ఆకర్షణీయంగా ఉందో... ఆఖరి బహుమతి కూడా అంతే అయిస్కాంతంలా... మొగవాళ్ళకి నోరు ఊరించేలా, ఆడవాళ్ళకి ఎద ఊగించేలా ఉంది.

ముఖ్యంగా మూడో బహుమతి అ...యి...తే (క్షమించాలి. కొన్ని గౌరవప్రదమైన అభ్యంతరాల వల్ల బహుమతుల వివరాలు ఇక్కడ చెప్పటం లేదు).


గంధర్వుల వరుసలో మొగుడి పక్కన నిలబడిన ఒక గంధర్వ కన్య (క్షమించాలి...శ్రీమతి) ఆశగా–

"ఏవండీ! ఈ పోటీలో మనం నెగ్గుతామంటారా?" అడిగింది.



## నవ్వు కొమ్మచ్చి

సరసి




"ఇంకా సంశయం ఏమిటే పిచ్చి దానా?" అంటూ నవ్వాడు గంధర్వుడు.

"...పోతే నాకు ఒకటే అనుమానం!"

"ఏమిటండీ అది?..." కంగారుగా ప్రశ్నించింది.

"మనం దంపతులు కాదనీ, పెళ్లి పెటాకులు లేకుండా కేవలం 'కలిసి' ఉన్నామనీ న్యాయనిర్ణేతలు అభ్యంతరం పెడతారేమో..." అన్నాడు.

"పెటాకులు లేక పోవచ్చేమో గానీ, పెళ్లి లేక పోవటం ఏమిటండీ? మూడేళ్ళ క్రితం ఇంద్రావన్ గార్డెన్స్‌లో మనం... గంధర్వవివాహం చేసుకున్నాంగా."

"కానీ దానికి సాక్షులు లేరుగా!"

"తొలి ముద్దు పెట్టుకుని... మరి కాస్త ముందుకు సాగుతూన్నప్పుడు నేనభ్యంతరం చెప్తే...'మన పెళ్లికి ఈ చెట్లూ చిలకలే సాక్షులు' అన్నారుగా!"

"గాంధర్వ వివాహానికి... చిలుక, ఎలకల సాక్ష్యాలు చెల్లవే అమరేశ్వరీ!"

"గాంధర్వ వివాహాలు బావుండ బట్టే భూలోకంలో చాలామంది యువతీ యువకులు హోమం ముందు పవిత్రంగా కూర్చోవడం మానేసి కేవలం కలిసి ఉంటున్నారని... ఆ రోజు మీరు ముద్దు తరువాత.... ముందుకు సాగుతూ అన్నారు."

"అవును! అన్నాను."

"అప్పుడు నేను 'ఈ కాలం యువతీ యువకు లకి హోమం పొగ కన్నా, పబ్బు పొగే బావున్నట్టుంది' అన్నాను. గుర్తులేదూ? అప్పుడు దానికి మీరు ఏదో పేరు కూడా పెట్టారు."

"లివింగ్ టుగెదర్. సహజీవనం!"

"ఆఁ... అదే..! మరి సహ జీవనానికి సాక్ష్యాలేమి ఉంటాయండీ? అయినా... మనిద్దరికీ వివాహం జరిగిందనటానికి నా కడుపులో పాపాయి సాక్ష్యం చాలదూ?"

"అది నీ స్త్రీత్వానికే ఋజువు తప్ప మరి దేనికీ కాదు దేవీ!"


"అంటే మనం ఈ పోటీలో పాల్గొనటం వృధా అంటారా?"

"అనను... కానీ రంగస్థలం పై గొడవలు జరగొచ్చు. 'ముగ్గురిలో ఏ ఇద్దరికి బహుమతి ఇవ్వాలా' అని న్యాయనిర్ణేతలు అయోమయంలో పడవచ్చు. ఇద్దరు భార్యలున్న గురివిందలు తేలు కుట్టిన దొంగలు అవ్వొచ్చు!"

"మీరేం మాట్లాడుతున్నారో నాకు ఒక్క ముక్క అర్థం కాలేదు. ముగ్గురేమిటి?"

"నా రెండో భార్య కూడా పోటీకి వెళ్దాం అని గొడవ పెడుతోంది సహజీవనేశ్వరీ. అదీ సమస్య!"

ఎక్స్పైరీ డేట్ దాటిన అమృతం తాగి



నట్టు అప్సరస అదిరి పడి... "రెండో భార్యా? అది ఎవత్తె?" అంటూ కీచున అరిచింది.

"రెండేళ్ల క్రితం కుబేరా గార్డెన్స్‌లో నాట్యం చేస్తూంటే పరిచయం అయింది. అప్పటి కప్పుడే, అక్కడికక్కడే వివాహం చేసుకున్నాను."

"ఓహో! మరి దానికి సాక్షాలు?" వెటకారంగా అడిగింది.

"ఆమె కడుపులో బిడ్డే సాక్ష్యం!"

"అది స్త్రీత్వానికే తప్ప వివాహానికి ఋజువు కాదని మీరే అన్నారు కదా?"

"కానీ మేడ్ ఫర్ ఈచ్ అదర్ పోటీకి రెండో ఎంట్రీగా మా ఇద్దరి ఫోటో పంపించాను!"

"వెళ్లండి! ఆ టక్కు టక్కుటములాడితోనే పోటీకి అఘోరించండి. 'మేడ్ఫర్ ఈచ్ అదర్' పోటీలో మీ జంట... లాస్టు నుంచి ఫస్టున వస్తారు. ఇదే నా శాపం!" అనేసి అక్కడి నుంచి విసవిసా వెళ్ళిపోయింది.


గంధర్వుడు గుబ్బనంగా నవ్వుకున్నాడు.

గతంలో ఇదే ట్రిక్ ఉపయోగించి ఇద్దరు పెళ్ళాలని వదిలించుకున్నాడు.

భూలోకవాసుల 'లివింగ్–టుగెదర్' కొత్త కాన్సెప్ట్‌కి మనసులోనే కృతజ్ఞతలు చెప్పు కుంటూ... బృందావనగార్డెన్స్‌లో కొత్తగా పరి చయమైన మరో గంధర్వ కన్య(!)ను కలుసుకో వడానికి బయల్దేరాడు.

✦✦✦

"త్వరగా లేవండి! అవతల సమయం దగ్గర పడుతోంది" శేషతల్ప పానుపుపై శయనించిన




భర్తతో అన్నది శ్రీలక్ష్మి.

"మనకి ఆ ఉత్తమ దంపతుల బహుమతి రాదు రమాదేవీ! వెళ్ళటం అనవసరం!!" అన్నాడు శేషతల్పసాయి.

"ఎందుకు రాదు?" ఉక్రోషంగా అడిగింది.

"చెపుతా విను! రాముడినై నిన్ను అనుమానిం చాను. కృష్ణుడినై నీకు సవతులని తెచ్చాను. అదొక కారణం. నువ్వు అహోరాత్రులూ నా కాళ్ళ దగ్గర కూర్చుని... పాదసేవ చేస్తూ ఉంటావు. అది మరో కారణం. అక్కడ న్యాయ నిర్ణేతలు స్త్రీవాదులు అయిన పక్షంలో మనకి 'సున్నా' కన్నా తక్కువ వేయలేనందుకు ఈ రెండు కారణాలూ చాలు".

"అలాంటి భయాలు మీకేమీ అక్కర్లేదులెండి.




అక్కడ స్త్రీ వాదులెవరూ లేరు. న్యాయ నిర్ణేత మన్మధుడు పురుష పక్షపాతి... పురుషులని సంతోష పెట్టటం కోసం, ఎక్కడో వరూధిని లాంటి వారి మీద తప్ప ఎప్పుడూ మగవారి మీదే బాణాలు వేస్తూ ఉంటాడు".

"అంతేనంటావా అంబుజాసనా?"

"అంతే కదా పురుషోత్తమా! ఇక పాదసేవ అంటారా? భర్త చరణ సేవ పెద్ద చాకిరీనా? ఆ మాట కొస్తే మీకన్నా స్త్రీవాది ఎవరండీ. అనుక్షణం భార్యతోనే ఉంటారు. అవతారాలు ఎత్తినా తోడు తీసుకు వెళ్తారు. మనిద్దరం ఆనం దంగా ఎవరి బాధ్యతలు వారు నెరవేరుస్తు న్నాము. లేదా పంచుకుంటున్నాము. మీకు అలసట వచ్చినప్పుడు ఆ నరకుడిని చంపింది నేనే కదా! ఏమి చేసినా లోకకల్యాణం కోస మేగా! బహుమతి మనకే వస్తుంది... లేచి తయారవ్వండి!" అంది.

పాలకడలి పై... ఈ చర్చ జరుగుతూ ఉండగా, బ్రహ్మలోకంలో... భర్తని పోటీకి తయారు చేస్తూ, "నాకున్నంత చాకిరీ ఈ ముల్లోకాల్లో ఇంకెవరికీ ఉండదు!" అని సర స్వతి విసుక్కుంటోంది.

"ఏమి చాకిరీ సరస్వతీ?..." లాలనగా అన్నాడు బ్రహ్మ.

"నాలుగు తలలకి తైలం వ్రాసి తయారు చెయ్యటం మామూలు చాకిరీనా?"

"భర్త కోసం చేసేదాన్ని చాకిరీ అనరు వాగీశ్వరీ... సేవ అంటారు!" **(సశేషం)**

# శ్రీమతి గుళ్ళపల్లి అరుణ కుమారి స్మారక కార్టూన్ పోటీ, యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకట లక్ష్మి స్మారక పురస్కారం ప్రదానోత్సవం



**హా**స్యానందం సౌజన్యంతో నిర్వహించిన శ్రీమతి గుళ్ళపల్లి అరుణ కుమారి స్మారక కార్టూన్ పోటీ... యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకట లక్ష్మి స్మారక పురస్కారం ప్రదానోత్సవం వైభవంగా జరిగింది.

జనవరి,26న, సాయంకాలం, విజయవాడ 'బాలోత్సవ భవన్‌లో' జరిగిన ఈ కార్యక్రమంలో కార్టూనిస్టులు, కార్టూనిష్టులు హాస్య రచయితలు, హాస్యప్రియులు పాల్గొన్నారు.



ఈ సభకు ముఖ్య అతిథులుగా- ప్రముఖ సాహితీవేత్త-**డా॥గుమ్మా సాంబశివరావు,** ప్రముఖ జ్యోతిష్కులు-**శ్రీ పాలపర్తి శ్రీకాంతశర్మ,** కరస్పాండెంట్, ఎ.సి కాలేజ్ ఆఫ్ లా, గుంటూరు-**శ్రీ జి.ఎలీషా,** కార్టూనిస్ట్-**శ్రీ బాచి,** ఎడిటర్, హాస్యానందం- **శ్రీరాము.పి,** కార్టూనిస్ట్, పోటీ నిర్వాహకులు- **శ్రీ పద్మదాస్** పాల్గొన్నారు.

డా॥గుమ్మా సాంబశివరావుగారు మాట్లాడుతూ-కార్టూన్లు సమాజానికి ప్రతిబింబంగా నిలుస్తాయి.వెయ్యి మాటల్లో చెప్పలేని భావాన్ని ఒక్క కార్టూన్ ప్రకటిస్తుంది అన్నారు.

ప్రముఖ కార్టూనిస్ట్ జాకీర్‌ను యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకట లక్ష్మి స్మారక పురస్కారంతో సత్కరించారు.




గుళ్లపల్లి అరుణ కుమారి స్మారక కార్టూన్ పోటీలో విజేతలు- శ్రీభాను, శ్రీమతి పద్మ, శ్రీశేఖర్, శ్రీనాగిశెట్టి, శ్రీలాల్, శ్రీఎమ్.రాము, శ్రీసురేంద్ర గార్లకు అతిథులు బహుమతులు అందించారు.

సాహితీవేత్త డా॥ కప్పగంతు రామకృష్ణ ఆద్యాంతం ఆహ్లాదంగా సభా నిర్వహించారు.



యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకటలక్ష్మి స్మారక పురస్కార గ్రహీత-శ్రీ జాకీర్












డాక్టర్ కప్పగంతు రామకృష్ణ
*ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ పాలక మండలి సభ్యులు*
90320 44115

**ఆధునికత పెరిగిన ఇప్పటి తరంలో భాష కూడా ఎన్నో ఆధునిక పోకడలు పోతోంది. దీని వల్ల అర్థాలు మారి అనర్థాలు జరుగుతున్నాయి. తెలుగు మాట్లాడే క్రమంలో జరిగే పొరపాట్లు, వాటివల్ల జరిగే తప్పులు, వాటిని సరిచేసుకోవాల్సిన విధానాలు అందరికీ తెలియజేయాలనే సంకల్పంతో... భాషా చమత్కారాన్ని ఉపయోగిస్తూ చేస్తున్న ప్రయత్నం ఇది.**

(గత సంచిక తరువాయి)

**“**పిల్లలన్నాక తప్పులు రాయకపోతే ... కావ్యాలు రాస్తారా ఏమిటీ? మరీ విడ్డూరం కాకపోతే...” అంటూ పిల్లల్ని వెనకేసుకొచ్చింది కాంతం.

“అది కాదే... ఒకటి, రెండు క్లాసులు చదివే పిల్లలు రాస్తే పర్వాలేదు. పదో తరగతికి వచ్చిన తర్వాత కూడా చిన్న చిన్న పదాలు కూడా తప్పు రాస్తే ఎలాగే తట్టుకునేది? నేనేమన్నా అన్వయదోషాలు, అలంకార దోషాలు, వ్యాకరణ దోషాలు పట్టుకుంటున్నానా? కనీసంగా గుణింతాలు తప్పు లేకుండా రాయమనేగా అంటున్నది.

**కధ** అని రాయకూడదు... **కథ** అని రాయాలి. మీకు అర్థమయ్యేలా చెప్పాలంటే ‘ధ’కి పొట్టలో చుక్క పెట్టాలి. అసలు వీళ్ళకి ‘థ’ అనే అక్షరం తెలియదా అంటే... అదీ కాదు. **వీథి, వ్యథ** అని రాస్తారు. ఈ పదాల విషయంలో ‘ధ’ కి పొట్టలో చుక్క పెట్ట కూడదు. **వీధి, వ్యధ** అని రాయాలి. అలాగే, **శ్రీనాధుడు** అని రాయకూడదు. **శ్రీనాథుడు** అని రాయాలి.


అర్థం అంటే ఇంగ్లిషులో మీనింగ్ అని అర్థం. ‘ర’ కింద పొట్టలో చుక్క ఉండే థ వత్తు రాయాలి. ఏదైనా పదానికి మీనింగ్ కావాలని అడగాలంటే ‘అర్థం’ చెప్పమనో, రాయమనో అడగాలి. అలాకాకుండా అర్ధం అని రాస్తే సగం (ఇంగ్లిషులో హాఫ్) అని అర్థం వస్తుంది. అర్ధ భాగం అంటే సగభాగం, అర్ధవృత్తం అంటే వృత్తంలో సగం, అర్ధ చంద్రుడు అంటే సగం చంద్రుడు అని అర్థం.”

“అయ్యో శ్రీవారూ!... మీ బాధ అర్థమైంది కానీ, ఇవాల్టికి ఈ పేపర్ల గోల పక్కన పెట్టి... కాసేపు అలా వంటిట్లోకి రండి. మీకు ఇష్టమైన మిర్చిబజ్జీ వేసి పెడతా. నాకూ సహాయం చేసినట్లు ఉంటుంది. మీ మనసూ తేలికపడుతుంది.” అన్నది రత్నం.

మాంత్రికుడి ప్రాణాలు ఏడు సముద్రాల అవతల చింతచెట్టు తొర్ర లోని చిలకలో ఉన్నట్లు తెలుసుకున్న రాజకుమారుడి మాదిరిగా నా ప్రాణాలు కాఫీలోనూ, మిర్చిబజ్జీలోనూ ఉన్నాయన్న విషయం కనిపెట్టే సింది నా రత్నం. ఇక చెప్పేదేముంది...

బజ్జీ కోసమై వలలో పడెనే పాపం పసివాడు... అయ్యయ్యో పాపం పసివాడు...

✦✦✦




‘అమ్మనుడి అటకెక్కిస్తారా!’ సౌజన్యంతో


“ఇప్పుడేమంత తొందర వచ్చిందని. పుస్తకం పూర్తయింది అనగానే ముద్రణకు పంపించేయటమేనా?... అక్షరదోషాలు వగైరా ఏమైనా ఉన్నాయోమో అని ఓసారి పరిశీలిస్తే మంచిది కదా. ఇలా ముద్రణ పూర్తవుతుందో లేదో అలా ఆవిష్కరణ సభలు, సన్మానాలు, ప్రచారాలు, ఆర్భాటాలు మొదలు. వీటి మీద పెట్టిన దృష్టిలో వందో వంతు పుస్తకం తయారీవిషయంలో పెడితే విషయ నాణ్యత ఇంకా పెరిగేది. ఏ ఒక్కరికీ భాష గురించి ఆలోచనే ఉండదు. ఎంతసేపటికీ ప్రచారమే!”

“ఏమండోయ్ తెలుగుతల్లి ముద్దుబిడ్డ గారూ! (ముద్దు మరీ ఎక్కువనై

ప్పుడు కాంతం నన్ను అలాగే పిలుస్తుంది లెండి) ఏంటి సంగతి? మీలో మీరే మాట్లాడు కుంటున్నారు. మళ్ళీ ఏ దురదృష్టవంతుడు తగిలాడు. ఉదయాన్నే తిట్ల దండకం ప్రారం భించారు...” అంటూ కాంతం నా పక్కన నిలబడింది వయ్యారంగా.

నా పరిస్థితి, వగలూ వయ్యారాలు పట్టించు కునేలా లేదు.

అయినా, ఇప్పుడు వీడిని పుస్తకం రాయ మని ఎవరు అడిగారు?! పోనీ, రాద్దామను కున్నప్పుడు... ఆ విషయంలో పండితుల్ని సంప్రదిస్తే బాగుండేది కదా! లేనిపోని మొహ మాటాలు... భేషజాలు...” నా ఆవేదన కొన సాగుతూనే ఉంది.




“మహానుభావా! మీ శాపనార్థాలు, తిట్ల దండకాలు కాస్తంత ఆపుతారా... మమ్మల్ని పట్టించుకునేదేమైనా ఉందా?” అంటూ కాంతం మళ్ళీ మాటకలిపింది.

చిరాకున ఉన్నానేమో, కాంతాన్ని పట్టించు కోలేదు. కాస్తంత కాఫీ తెచ్చి నా మొహాన పొయ్యి అంటూ విసుక్కున్నా!

అంతే... దాదాపుగా అన్నంత పని చేసింది కాంతం. కాకపోతే మొహాన పొయ్యకుండా అలా విసురుగా కాఫీ గ్లాసు పడేసి వెళ్ళి పోయింది.

జరగబోయే ప్రమాదాన్ని గమనించిందో ఏమో, నా కూతురు మనోజ్ఞ...“నాన్నా!” అంటూ దగ్గరకు వచ్చి, నా మెడ మీద చేతులు వేసి, బుగ్గమీద చక్కటి ముద్దుపెట్టింది. అంతే! నా చిన్నతల్లి ఆప్యాయతకు ఆవేశం చల్లారి పోయింది.

“ఏంటి నాన్నా అలా ఉన్నారు? ఏమైంది? ఎవరిమీదో చికాకుపడుతున్నారు?” అంటూ పెద్దమనిషి తరహాలో నా ఆవేశాన్ని చల్లార్చి, సముదాయించే ప్రయత్నం చేసింది.

“సరిపోయింది... తండ్రీ కూతుళ్ళకి... ఎటొచ్చీ నేనే పరాయిదాన్ని అయ్యా! కాని వ్వండి. ఎన్నాళ్ళు సాగుతుందీ వ్యవహారం. అది అత్తారింటికి వెళ్ళాక అప్పుడు తెలుస్తుంది నా విలువ!” అంటూ సాధింపులు మొదలు పెట్టింది అప్పుడే అటుగా వచ్చిన కాంతం.

“అబ్బా! ఉండవే... అసలు విషయం అదికాదు...” అంటుండగానే...

“మీరు చెప్పారు కాదూ...” అంటూ సన్నాయి నొక్కులు నొక్కింది.

“నిన్న సాయంత్రం బడి నుంచి తిరిగి వస్తు న్నప్పుడు మన వీధి చివరలో ఉండే సుబ్బా రావు ఎదురై, ఈ మధ్య తాను రాసిన పుస్తకం ప్రచురితమైందని చెబుతూ... ఓ పుస్తకం నాక్కూడా ఇచ్చాడు. ఇదిగో... ఇవాళ ఆది వారం, బడికి సెలవు కదా! తీరికగా పుస్తకం చదువుదామని మొదలుపెట్టా...”

“ఇక అర్థమైందిక! అతగాడు రాసిన తప్పు లన్నీ మీ ముందు వరుసకట్టి నిలబడ్డాయి. వాటిని చదివి తట్టుకోలేక మీ మనసు ఆవేదన పడింది... అంతే కదా!” అంటూ మూతి విరిచింది కాంతం.

“అమ్మ మాటలు పట్టించుకోకండి నాన్నా! ఏం జరిగిందో చెప్పండి... తప్పుల్లేకుండా తెలుగు ఎలా రాయాలో నేను కూడా నేర్చు కుంటా!” అంటూ బుద్ధిగా కుర్చీముందు కూర్చుంది.

“వాక్యం రాసేటప్పుడు చాలా స్పష్టంగా, అర్థవంతంగా ఉండేలా పదాలు ఎంచుకోవాలి. ముఖ్యంగా వాటికి దీర్ఘాలు, వత్తులు ఇచ్చే విషయంలో చాలా జాగ్రత్త తీసుకోవాలి. ఈ పుస్తకంలో ఓ చోట **‘ఆ ఇంటికి ఒక్కడూ వెళ్ళడు’** అని రాసాడు రచయిత. నిజానికి, ఆ సందర్భంలో రాయాల్సింది **‘ఆ ఇంటికి ఒక్కడు వెళ్ళడు’** అని. **(సశేషం)**



సరికొత్త సరదా శీర్షిక

# వాక్చిత్రం



సుధామ-9849297958

## నాసికోపాఖ్యానం (అను ముక్కందం)

**'ముక్కూ మొహం తెలియనివాడితో ఆ నవ్వులేమిటే' అని ఓ అమ్మాయిని అడిగితేనే తెలుస్తోంది కదా- 'ముక్కు'కు ఎంత ప్రాముఖ్యం వుందో!...**

**అసలు మొహంలో ముక్కు బట్టే అందమైన 'లక్కు' మరి! క్లియోపాత్రా ముక్కు ఎంత ఫేమస్సో తెలుసుగా!... అలా లేకపోతే ఆమె 'క్లియోపాత్రా' కాక, ఏ 'మసిపాత్ర'యో అయిపోయేది.**

తెలంగాణ సాధించి ఓ దశాబ్దకాలం రాష్ట్రాన్ని ఏలిన 'ముక్కుమంత్రి'...అదే ముఖ్యమంత్రి కె.సి.ఆర్.గారి 'ముక్కు' బట్టే ఓ ప్రత్యేకత ఆయనకు అవలీలగా లభించిందని కొందరి ప్రగాఢ ఉవాచ!

కిందటి నెల సంక్రాంతికి రాధ ముగ్గు వేస్తూంటే గోపాళం చూసి... 'మీ ముక్కు చాలా బాగుంది' అన్నాడు.

రాధ వాళ్ళ నాన్న అది విని- 'మా అమ్మాయి ముక్కు బాగుందని అనడానికి నువ్వెవరోయ్' అని గయ్యిమంటే నేనన్నది 'ముగ్గు' గురించి 'ముక్కు' గురించి కాదు. అయినా నేనీ వీధి ముగ్గులపోటీకి ఓ జడ్జిని అని గోపాళం తెళాయించేసాడుట! 'ముఖ్యు' అని గట్టిగా నొక్కి మెచ్చుకుంటే ఉపయోగం అది మరి!

ఒకరికి అప్పు ఇచ్చినప్పుడు 'ముక్కు పిండి వసూలు చేయగలం' అన్న ధైర్యం ఉండాలి. లేదా గాలికి ఎగిరిన ముగ్గుపిండి అని సర్దుకుపోగల నైజం ఉండాలి.

ప్రేమకూ, ఆగ్రహానికీ కూడా ముక్కుది ముఖ్యపాత్రే!

హీరోయిన్ మీద ప్రేమ పొంగితే హీరో ఆమె ముక్కు సుతారంగా పట్టుకుని ఊపుతాడు. నచ్చలేదనుకోండి అప్పుడూ హీరోయిన్‌కు కోపం 'ముక్కు' మీదనే ఉంటుంది. ఏమయినా 'ముక్కుసూటి' మనుషులు ఎప్పుడూ గ్రేటే!


కోటేరులాంటి ముక్కు, సంపెంగలాంటి ముక్కు అంటూ...

'ముక్కు చూడు ముక్కందం చూడూ' అనేది భలే ప్రశంస!

ముక్కు బాగుంటే కదా 'ముక్కెర' అందం అయినా!

ఓ అందమైన అమ్మాయి సినిమా నిర్మాత దగ్గరకు వెళ్ళి

'నా ముక్కు చాలా సెక్సీగా ఉంటుంది అని అందరూ మెచ్చు కుంటారు సార్! మీరు నాకు మీ సినిమాలో ఛాన్స్ ఇవ్వాల్సిందే" అని గోములు పోయిందట.




దానికి నిర్మాతగారు "వద్దులే తల్లీ! అంత సెక్సీగా ఉందని సెన్సార్‌వాళ్ళు కోసినా కోసే స్తారు. అసలే ఇప్పుడు బ్నింగారు, ఆంధ్రభూమి వీక్లీకి ఒకప్పటి ఎడిటర్ ఎ.ఎస్.లక్ష్మి గారు సెన్సార్‌బోర్డు సభ్యులు కూడా అయ్యారు." అన్నాడట.

"అతనికేం లోపం ముక్కొంకరా? మూతొం కరా?" అని ముక్కుకూ మూతికీ వంకర లేక పోతే ఎవరయినా అందగాడి కిందే లెక్క! మరేవీ లోపాలు పరిగణనలోనికి రావన్నమాట!

క్లియోపాత్రా ముక్కు ఓ ఇంచ్ తక్కువయినా, బిల్‌క్లింటన్ ముక్కు చప్పిడిగా వున్నా... చరిత్ర మరోలా ఉండేదే!

ఏ మొహానికి ఏ రకం ముక్కు నప్పుతుంద నేది బ్రహ్మగారి కంప్యూటర్ బ్రెయిన్ ఎలా చెబితే అలా అనుకుంటాం గానీ ప్లాస్టిక్ సర్జరీలు గట్రా వచ్చి అందాల సినీనటి శ్రీదేవి లాంటి వాళ్ళు ముక్కు షేప్‌లు మార్చేసుకుని విధికెదు రీదే ముందే వెళ్ళిపోయారని వాపోయాడు ఓ ప్రేక్షకుడు.

శ్రీదేవి ముక్కు షేప్ మార్చేసుకోకముందే 'అందగత్తె' అని అతగాడి ప్రగాఢ విశ్వాసం మరి!




చరాచర జగత్తులో వాసనలు... మంచివీ చెడువీ గ్రహించగలుగుతున్నాం అంటే 'ముక్కు' వల్లనే కదా! భావవినిమయమైన భాషలో కూడా ఉచ్చారణ దంత్యాలు, తాలవ్యాలే కాదు 'అను నాసికాలూ' వున్నాయి.

నాసిక అంటే 'ముక్కు'యే మరి!

ముక్కు కుట్టించుకుని చీపురుపుల్ల నుండి వజ్రపుతునక దాకా రకరకాల ముక్కుపుడకలు, ముక్కెరలు పెట్టుకుని స్త్రీలు శోభాయమానంగా కనిపిస్తూంటారు. ఆ అందం చూసి పురుషులు ముక్కున వేలేసుకుని ఆశ్చర్యానందాలు పొందుతూంటారు.

ఇప్పుడంటే కొంచెం మందగించిందేమో గానీ... ఒకప్పటి రోజుల్లో మగవాళ్ళకి 'ముక్కుపొడుం' పీల్చే అలవాటుండేది.

నశ్యం దట్టించి వాళ్ళ ముక్కులు అవశ్యం రాణించేవి!

'అంబాళ్ నశ్యం' లాభాలన్నీ నాటి మగవాళ్ళ ముక్కులవల్లే!

తాతయ్య ముక్కుపొడుం డబ్బా దాచేయడం మనవల వినోదం నాడు! 'నోస్‌డ్రాప్'లు, 'ఇన్‌హెల్లర్లు' తయారుచేసే కెమిస్టులు, ఎడినాయిడులు (అంటే ముక్కులో పెరిగే దుర్మాంసం), సైనస్ రోగాల నివారణకు కృషి చేసే డాక్టర్లు అందరికీ ముక్కుమీదే బ్రతుకు. వీళ్ళంతా అవతలివారి ముక్కు వల్లే బ్రతుకుతారాయె!

ఆయిల్ రిఫైనరీల్లో స్మెల్ ఆబ్జర్వర్లు ఉంటారు. నూనెల వాసనలు, పరిమళాలు సరిగ్గా ఉన్నాయా లేదా అని ముక్కుతో వాసన చూసి నిర్ధారించే ఉద్యోగం ఎంత గొప్ప.

వారి ముక్కే వారి జీవనోపాధి!

ముక్కుకు శస్త్రచికిత్స అనేది మనదేశంలో 3 వేల ఏళ్ళ క్రితమే ఉందట! ఇటలీలో 16వ శతాబ్దంలో ముక్కును దీర్చిదిద్దే నిపుణులకు గిరాకీ ఎక్కువగా ఉండేదిట!

ఏమయినా అందం అంటే ముక్కుదేనర్రా!

'ముక్కు' తిమ్మన అని నంది తిమ్మనగారికి పేరు రావడానికి ఆయన ముక్కుమీద రాసిన పద్యాన్ని రామరాజ భూషణుడు 'వసుచరిత్ర'లో వాడుకున్నాడనీ, దాని ప్రసిద్ధి కారణమనీ కొందరంటారు.


అన్ని పువ్వుల మీదా వాలే తుమ్మెద సంపెంగ మీద వాలదట. ఆ వివక్ష ఏమిటని సంపెంగ ఘోరతపస్సు చేసిందట.

ఆ తపఃఫలంగానే మరుజన్మలో అది అమ్మాయి ముక్కుగా అవతరించిందట. అప్పుడు ఒకటి కాదు రెండు తుమ్మెదలు వాలాయట!

ముక్కును సంపెంగపువ్వుగానూ కంటి చూపులను తుమ్మెదలుగానూ పోల్చడం కవి సమయం!

ఇంతకీ ఆ పద్యం చెప్పేసి సెలవుచ్చుకుంటానే!

**నానాసూన వితాన వాసనల నానందించు సారంగ మే**
**లా నన్నొల్లదటంచు గంధఫలి బల్కాకం దపం బందియో**
**షా నాసాకృతిఁ దాల్చి సర్వసుమనస్సౌరభ్య సంవాసియై**
**పూనెంౘ బేక్షణమాలికా మధుకరపుంజంబులిర్వంకలన్**


ప్రసిద్ధ కార్టూనిస్టు శ్రీ ప్రసాద్ కాజ గారి కార్టూన్ల సంకలనం **'కార్టూన్ కాజాలు'** పుస్తకం విడుదలయింది. ఈ పుస్తకాన్ని **'కార్టూనిస్టు రామకృష్ణ ఫౌండేషన్'** సౌజన్యంతో హాస్యానందం ప్రచురించింది.
ఇందులో సుమారు **210** కార్టూన్లు ఉన్నాయి.
**1976** నుండి కార్టూన్లు వేస్తున్న కాజ ప్రసాద్‌గారు వేసిన కొన్ని కార్టూన్లతో ఈ సంకలనం ప్రచురించటం జరిగింది.
ఈ 'నవ్వుల గుచ్ఛం' కావాలనుకునేవారు ఈ చిరునామాకి సంప్రదించగలరు.

**Prasad Kaza,** F # 104, 2nd floor, Rukmini Apartment, yousufguda checkPost ,
Opp:Government High School, **HYDERABAD-500 045.** Ph: 86865 77793



# బుర్ర పాడు చేసే కథ

గంగాధర్ వడ్లమన్నాటి-
9908445969

**లక్ష్మమ్మ సుబ్బారావ్‌గారి వంక చూస్తూ, కళ్ళు పెద్దవి చేసి, చేతులు తిప్పుతూ ఏవేవో సైగలు చేసింది. ఏవీ అర్థం కాక, తెల్ల మొహంతో,బుర్ర గోక్కుని చూస్తూ ఊరుకున్నాడు సుబ్బారావ్. ఆమె కళ్ళు ఉరిమి, పళ్ళు కొరికి, చిన్నగా తల కొట్టుకుని... "ఏవీ అర్థం కాదు! ఒట్టి సత్తెకాలపు మనిషి. అందుకే ఇలా అయింది!" అని చిన్నగా నసుగుతూ వెళ్ళి, అతను కూర్చున్న సోఫా దగ్గరకి వచ్చి, అతని పక్కనే కూర్చుంది.**

సుబ్బారావ్, కాస్త లోగొంతుతో– "ఏమిటే... నీ మూగ సైగలు. కోడలు చూస్తే ఏమను కుంటుంది చెప్పు?" అడిగాడాయన... అటూ ఇటూ చూస్తూ.

"అందుకేగా, ఇక మీకు ఆ సైగలుతో చెప్పి ప్రయోజనం లేదనీ, అర ముక్క కూడా అర్థం చేసుకోలేరనీ, మోకాళ్ళ నొప్పులున్నా, ఇలా మూడు అడుగుల్లో మీ దగ్గరకి వచ్చి మీ పక్కన కూర్చున్నది." చెప్పింది... అతని బుగ్గలో ఓ పోటు పొడుస్తూ.

"అబ్బా!" అని బుగ్గ రుద్దుకుంటూ...

"అసలు విషయం ఏవిటో చెప్పావ్ కాదు!" అన్నాడాయన ఆముదం తాగిన మొహంతో.

అటూ ఇటూ చూసి, అతనికి మాత్రమే విన బడేలా, చిన్న గొంతుతో అతని చెవిలో...

"మన కోడలు ఆఫీస్‌కి వెళ్ళబోతోంది. ఆమె పెళ్ళి విషయం... నిన్న పొద్దున్న అడగండీ అంటే, సాయంత్రం అమ్మాయి ఆఫీసు నుండి వచ్చాక అడుగుతా అన్నారు... పోనీ నిన్న సాయంత్రమైనా అడిగారా అంటే అదీ లేదు. కనుక ఇప్పుడైనా మొహమాటం మట్టి గడ్డ లేకుండా ముందుకు అడుగేయండి... ఆ పామర్రు కుర్రాడిని పెళ్ళి చేసుకుంటుందో లేదో అడిగేయండి!" చెప్పిందామె

బిక్క మొహం వేసుకు చూస్తూ...

"తప్పదంటావా?!" అడిగాడాయన కాస్త వణుకు స్వరంతో.

"తప్పదంటే తప్పదు! ఈరోజు ఆమెని అడిగేసి ఏదో ఒక నిర్ణయం చెప్పమనండి... మనం మాత్రం ఎన్నాళ్ళని ఇలా బిక్కు బిక్కు మంటూ ఉంటాం. ఆమె పెళ్ళి చేసుకుని వెళ్ళి పోతే మనకి కొంచెం మనశ్శాంతి, ప్రశాంత తనూ..." చెప్పింది.

ఇంతలో బెడ్రూంలో నుండి గబ గబా నడిచి వచ్చి, తన బొట్టు బిళ్ళని మరోసారి చూపుడు వేలితో తడిమి సరి చేసుకుని, చేతికి హ్యాండ్ బ్యాగ్ తగిలించుకుని...

"ఛ!... అన్నీ తీసుకుని అసలైంది మర్చి పోయాను!" అని మళ్ళీ తన బెడ్రూంలోకి వెళ్ళి, తన కార్ తాళాలు తెచ్చుకుంది.

తర్వాత "అత్తయ్యా! మావయ్యా, నేను ఆఫీస్‌కి వెళ్ళి వస్తాను!" చిన్న చిరునవ్వుతో చెప్పింది లలిత.

"సరేనమ్మా!" అని ఓ క్షణం తర్వాత...


"మా ఆవిడన్నట్టు, ఇప్పుడే ఆ విషయం మరోసారి గుర్తు చేయాలా! వద్దులే, ఇపుడు ఆదరా బాదరాగా ఆఫీస్‌కి వెళ్తోంది. ఇంత హడావుడిలో ఇప్పుడు వద్దు. ఆమె సాయంత్రం ఆఫీస్ నుండి వచ్చాక సావీగా తాపీగా మాట్లాడ తాను!" అని తనలో తాను నసుగుతుండగా,

లలితకి ఆ గుసగుసలు చెవిన పడ్డంతో,

"మావయ్యా! అలా నుయ్యిలో నుండో... గొయ్యిలోనుండో మాట్లాడినట్టు, అంత నెమ్మ దిగా మీలో మీరు మాట్లాడుకుంటే ఎలా! నాతో ఏదైనా చెప్పాలనుకుంటే చెప్పండి!" అడిగింది లలిత సుబ్బారావ్ వైపుకి నెమ్మదిగా నడిచి వస్తూ.

ఆమె మాటలకి చిన్న వెర్రినవ్వు నవ్వి...


"అదీ... మరీ... అదేనమ్మా, నేను నీకు చెప్పిన ఆ పామర్రు పెళ్ళి సంబంధం వాళ్ళు, మన నిర్ణయం ఏవిటో తెలుకోవడానిగ్గాను... మళ్ళీ మళ్ళీ అదే పనిగా నాకు ఫోన్‌చేస్తున్నారు. నువ్వు పెళ్ళి కొడుకు తల్లికి బాగా నచ్చావట... ఆ అబ్బాయి కూడా చేసుకుంటే నిన్నే పెళ్ళి



చేసుకుంటానని ఒంటికాలి మీద నిలబడ్డాడట!"

"అలాగా! అంటే ఆ అబ్బాయికి ఒక కాలు..." నసిగింది లలిత సుబ్బారావ్ వంక అనుమానంగా చూస్తూ.

ఆమె ప్రశ్నకి తుళ్ళి పడి– "ఛ! ఛ!! అదేం కాదమ్మా! రెండు కాళ్ళూ ఉన్నాయి. ఏదో మాటకి అన్నానంతే. వాళ్ళ కుటుంబం కూడా మంచి కుటుంబమే. ఆస్తి ఎక్కువ ఉన్నా, అహం తక్కువున్న మనుషులు. అబ్బాయి పెద్ద కారుల్లో తిరుగుతున్నా,పెద్దలు కనబడితే కాళ్ళ మీద పడతాడట. బంగళాల్లో ఉంటారనే మాటే కానీ, ఒట్టి భోళా మనుషులు. బంగారం పెట్టుకుని తిరుగుతారు కానీ, ఏ విషయంలోనూ కంగారు పడరు. మన పెళ్ళిళ్ళ పేరయ్య, ఊర్లో కనిపిస్తే ఇదే విషయాన్ని



పెళ్ళికొడుకు మావయ్య మళ్ళీ అడిగాడట. నాకు కూడా రోజూ ఫోన్లు మీద ఫోన్లు చేసి వివరం అడుగుతున్నారు.... నువ్ 'ఊ' అంటే, ఆ మాంగల్యం తంతు నా మీద వేసుకుని, నీ బాధ్యత తీర్చుకుని, తర్వాత మమ అని ఈ శేష జీవితం గడిపేస్తాం. నువ్వు మాత్రం ఎన్నాళ్ళని కరెంట్ స్తంభంలా ఒంటరిగా ఉంటావ్ చెప్పు..." అడిగాడు సుబ్బారావు.

ఆ మాట వింటూనే లలిత, ఓ రెండు అడుగులు ముందుకు వేసి, తల పైకెత్తి సీలింగ్ ఫేన్ వైపు చూస్తూ–

"వద్దు మావయ్యా! వద్దు!! ఈ జన్మకి మీ అబ్బాయితో పెళ్ళి అయింది. తర్వాత నన్ను ఒంటరి దాన్ని చేసి వెళ్ళిపోయారు. మళ్ళీ వద్దు. కంఠంలో ప్రాణం ఉండగా నేను మరో పెళ్ళి చేసుకోను, అంతే!" చెప్పిందామె ముందుకు నడవబోతూ.

"అంటే మేం పెట్టుకొన్న ఆశలన్నీ..." అడిగాడు సుబ్బారావు ఆమె వైపు ఆశగా చూస్తూ.

"పాత రెండు వేల రూపాయిల నోట్లే..." చెప్పి బయటికి నడిచిందామె.

కొత్తగా పక్కింట్లోకి అద్దెకి వచ్చిన సరస్వతమ్మగారు, అప్పుడే ఇంట్లోకి రాబోతూ గుమ్మం దగ్గర ఆగి... వాళ్ళ మాటలు వింది.


లలిత ఇలా బయటికి వెళ్ళగానే... ఆవిడ ఇంట్లోకి అడుగుపెడుతూ

"మీరెంత అదృష్టవంతులు సుబ్బారావుగారు! మీ అబ్బాయి పోయినా, మీ బాధ్యతా, మీ ఇంటి బాధ్యతా తీసుకుంది. కోడె వయసులో ఉన్నా, కోర్కెలు జీరో బ్యాలెన్సు చేసుకుని, మీకు మాత్రం లైఫ్‌లో వైఫైలా ఉపయోగపడుతోంది. మరో పెళ్ళి చేసుకోకుండా కవ్వంలా కష్టపడుతూ, తన యవ్వనాన్ని మీకే ధార పోయాలనుకుంటోంది... మనుషులు కూడా రోబోల్లా మారిపోతున్న ఈ రోజుల్లో... ఇంత మంచి మనిషి..." అంటూ చీర కొంగు తీసుకుని కళ్ళొత్తుకుందామె.

ఆ పక్కింటావిడ వంక చూస్తూ... సుబ్బారావు పట పటా పళ్ళు కొరికేసి... మహా కోపంగా చూస్తూ–

"ఓహో! మీకు అలా అర్థమైందా! అయినా తప్పు మీది కాదు... మా కథే బుర్రపాడు చేసే కథలెండి. ఓ పట్టాన ఎవరికీ సరిగా అర్థమై చావదు!" చెప్పాడాయన చేతులు నులుముకుంటూ.

"అలా అయితే, మీరే అదేదో అర్థం అయ్యేలా చెప్పి చావచ్చు కదా అన్నయ్య గారూ!" అని నాలుక కరుచుకుని...




"అదే...అదే... ఇంతకీ అసలు ఏం జరిగింది అన్నయ్యగారూ?" అడిగింది వెర్రి నవ్వుతో వినయం నటిస్తూ.

"చెప్తాను! మా వాడు పోలేదు..." అని ఏదో చెప్పేంతలో...

"మరి మీ కోడలు, మీ అబ్బాయి పోయాడనీ..." అంటూ ఆముదం మొహంతో నీళ్ళు నమిలింది సరస్వతమ్మ.

"మా కోడలిది ఇంగ్లీషు మీడియం చదువులెండి, మా అబ్బాయి పోయాక అంటే, మనిషి పోలేదు, ఆ దరిద్రుడు దుబాయ్‌పోయాడు... ఆ పోయేకాలం వెధవ... పోయినేడు ఈమెని ప్రేమించి మరీ పెళ్ళి చేసుకున్నాడు... అది కూడా సరిగ్గా నేను రిటైర్ అయిన మరుసటి రోజే!...అన్నేళ్ళు ఆఫీసులో గొడ్డు చాకిరీ చేసిన నేను, అడ్డూ, అదుపూ లేకుండా... ఆ రోజు నుండీ ప్రశాంతంగా విశ్రాంత జీవితం గడపొచ్చని ఎన్నో మెరుపుకలలు కన్నాను....

కానీ వాడు పెళ్లి చేసుకుని, నా కలలన్నిటికీ కన్నాలు పెట్టేసాడు.... పెళ్ళైన కొత్తలో కొంతకాలం ఇద్దరూ పప్పుబెల్లాల్లా బాగానే ఉన్నారు... ఆ తర్వాతే మాకు పక్కలో బళ్ళాల్లా తయారయ్యారు.

వాళ్ళకి మాటా, మాటా వస్తే... మా పేటంతా మా ఇంటివైపు తొంగి చూసేంత రభస చేసేవారు. ఇక వాళ్ళకి గొడవొస్తే చాలు... గోడలు బద్దలయ్యేంత కేకలతో ఇద్దరూ భూ చక్రాల్లా ఇల్లంతా తిరుగుతూ మరీ కొట్టుకు చచ్చేవారు... కొందరు వేరే కాపురం పెట్టించమని సలహా ఇచ్చినా, మా వాడు దానికి ససేమిరా అనేసాడు.

తర్వాత కొంత కాలానికి... వద్దన్నా ఇద్దరూ విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత వాడు దుబాయ్ పోయాడు.

హమ్మయ్య పీడ విరగడయిందనుకున్నాం.

ఎవరి జీవితాలు వాళ్ళు హాయిగా, ప్రశాంతంగా బ్రతుకుతారని మేం ఊపిరి పీల్చుకున్నాం.

కానీ ఓ రోజు ఈ మా కోడలు, మీరే నా తల్లిదండ్రులు, నేను మీ దగ్గరే ఉంటాను... అంటే ఇద్దరం పొంగడాల్లా పొంగిపోయాం, ఊతప్పాల్లా ఉబ్బిపోయాం. తర్వాత క్షణమే సరే అంటూ సంతోషంగా తలలు ఊపి మరీ... బార్లా తలుపులు తెరిచి ఆమెని ఇంట్లోకి ఆహ్వానించాం.

కానీ రాను, రాను మా జీవితాలతో ఆమె తొక్కుడు బిళ్ళ ఆడటం ప్రాక్టీస్ చేస్తుందని ఊహించలేకపోయాం.

ఆ తర్వాత ఇద్దరం తలలు పట్టుకున్నాం. కారణం, ఆమె ఏదోక సాకుతో నా పెన్షన్ మొత్తం తీసుకోవడం మొదలెట్టింది. తర్వాత, నాతో కొంత అప్పు కూడా చేయించి, దాంతో కారు కొనుక్కుంది. కొంతకాలానికి, ఆమెకి నా పెన్షన్ డబ్బులు మొత్తం ఇచ్చి, ఆమె మాకు ఇచ్చేదే పుచ్చుకోవడం వరకూ వచ్చింది. ఏవిటమ్మా ఇది అని అడిగితే చాలు... అన్ని భాషల్లోనూ తిడుతోంది.

మీ అబ్బాయి వల్లే నా జీవితం పోయిందని, మా దుంప తెంచుతోంది.

మీరిద్దరూ ఇష్టపడే కదా మాకు చెప్పకుండా పెళ్లి చేసుకున్నారు అంటే...కాదు మీ వాడే నన్ను మోసం చేశాడు అంటూ మమ్మల్ని

నానా మాటలూ అని ముక్కు చీదుతోంది.

అందుకే బాగా ఆలోచించి, దీనికి పరిష్కారంగా, ఆమెకి పెళ్ళి సంబంధాలు చూస్తున్నాం. ఆమె పెళ్ళి చేసుకుని ఓ ఇంటికి వెళ్ళిపోతే, మా మానాన మేము ప్రశాంతంగా జీవితం గడపాలని మా ఆశ!" చెప్పాడు సుబ్బారావు.

అది విన్న ఆ పక్కింటావిడకి బుర్ర తిరిగినట్టు అనిపించి...

"ఇది నిజంగా బుర్రపాడు చేసే కథే" అని కిందపడబోతూ గోడ పట్టుకుని నిలదక్కుకుంది.

ఇంతలో సుబ్బారావు... తన ఫోన్ చూసుకుంటూ, మొహాన్ని చాటంత చేసుకుని...

"లక్ష్మీ!... గుడ్‌న్యూస్, ఇక మనం ప్రశాంతంగా బతికే మంచి రోజులొచ్చేసాయ్. మన కోడలు లలిత, పామర్రు కుర్రాడిని పెళ్ళి చేసుకోవడానికి ఒప్పుకుంటున్నట్టు నాకు మెసేజ్ పెట్టింది." ఉత్సాహంగా చెప్పాడాయన.

అప్పుడే ఫోను మాట్లాడి పెట్టిన లక్ష్మమ్మ గారు... సుబ్బారావ్ వంక కాస్త నీరసంగా చూస్తూ...

"ఏవండీ బ్యాడ్‌న్యూస్! మనబ్బాయి ఈ వారం దుబాయి నుండి వస్తున్నాడట. లలితనే మళ్ళీ పెళ్ళి చేసుకుంటాడట. మనల్ని ఎలా అయినా సరే ఒప్పించమని... నాకు ఫోన్ చేశాడు!" చెప్పడంతో...


"అంటే కథ మళ్ళీ మొదటికి వచ్చినట్టేనా!... ఇక మన శేషజీవితాలలో... ప్రశాంతత తుస్సేనా?!..." అన్నాడు సుబ్బారావు లక్ష్మమ్మ వంక దీనంగా చూస్తూ.


వాళ్ళ మాటలు విన్న పక్కింటావిడకి... ఈ సారి బుర్రతో పాటు కళ్ళు కూడా తిరగడంతో, దబ్‌మంటూ కింద పడిపోయింది.




# చిలిపి చిలుకలు

**మురళీధర్**






మన తెలుగు కార్టూనిస్టుల వైభవాన్ని పరిచయం చేస్తున్న శీర్షిక! 6

# నందు

**మా**ర్చి 13న 1979లో అనాజిపురం, రంగారెడ్డి జిల్లాలో జన్మించారు. పెరిగింది భూదాన్‌పోచంపల్లి, నందు అసలుపేరు గుంటి దయానందు. వీరి తల్లిదండ్రులు సత్తయ్య–రాములమ్మ.

6వ తరగతి పూర్తి కాగానే చేనేత కార్మికుడిగా జీవనం సాగిస్తూ, కార్టూన్ల సాధనతో పాటు ప్రైవేట్‌గా చదువుకుంటూ బి.ఎ. పూర్తి చేసారు.

ఇంట్లో వీరి అన్నగారు (చంద్రశేఖర్) బొమ్మలు గీస్తుండేవారు. అలా మొదలైన ఆసక్తి మృత్యుంజయ్ కార్టూన్లను పరిశీలిస్తూ కార్టూనిస్టు అయ్యారు. మొదట్లో మిత్రుడు బింగి సత్యానారాయణ ఐడియాలతో కార్టూన్లు గీసారు. అలా ఇద్దరి పేర్లలో 300 పైగా కార్టూన్లు ప్రచురితమయ్యాయి.

నందు పేరుతో 2003లో ఆంధ్రభూమిలో మొదటి కార్టూన్ పబ్లిష్ అయింది. అలా సుమారు 300 కార్టూన్లు ప్రచురితమయ్యాయి.


పోటీల్లో పాల్గొన్నది తక్కువే అయినా కొన్ని రాష్ట్రస్థాయి బహుమతులు గెలుచుకున్నప్పటికీ, బాపుగారు హాస్యానందంలో నందు కార్టూను చూసి మెచ్చుకోలుగా రాసిన ఉత్తరాన్నే పెద్ద బహుమతిగా భావిస్తారు.

ఇతనిలోని ఆసక్తిని ప్రోత్సహిస్తూ సంఘమిత్ర సంస్థ, అక్షర సంస్థలు, చేనేతరంగం సమస్యలపై కార్టూన్లు వేయించి 2007లో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో రెండు రోజులపాటు ఎగ్జిబిషన్ నిర్వహించారు.

కరోనా కాలంలో కూడా చేనేత సమస్యలపై స్పందిస్తూ సోషల్ మీడియా వేదికగా కొన్ని కార్టూన్లు వేసారు. ఇవి పలువురి ప్రశంసలందుకున్నాయి.

తేజ న్యూస్ వీక్లీ, జమీన్‌రైతు పత్రికలకు పొలిటికల్ కార్టూనిస్టుగా... నవీన విద్య పత్రికలో ఆర్టిస్టుగా కొన్ని సంవత్సరాలు పనిచేసాక... ఈనాడు వారి తెలుగువెలుగు, బాలభారతం పత్రికల్లో ఆర్టిస్టుగా ఏడు సంవత్సరాలు పనిచేసారు. 2018 నుంచి ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆర్టిస్టుగా కొనసాగుతున్నారు.

వీరి కలం నుంచి మరిన్నీ మంచి మంచి కార్టూన్లు రావాలని కోరుకుంటూ హాస్యానందం అభినందనలు తెలుపుతోంది.















మీ ఇంటి దగ్గరి క్లినిక్ కాదు సార్ బిల్లివ్వడానికి..
గవర్నమెంట్ హాస్పిటలుని మరిచినట్టున్నారు..!
ప్రభుత్వ ఆసుపత్రి



'విఘ్నేశ్వర్' పేరు పెట్టుకోవడం తప్పయిపోయిందిరా.. మొదటిసారి
దొంగతనం చేయడానికి ప్రతి దొంగ వెధవా మా ఇంటికే వస్తున్నాడు.



మా వారు మ్యూజిక్ డైరెక్టర్ కాకముందు
వీటి మీదే సాధన చేశారు!


నాకూ అనుభవమేనండీ! ఒకే 'సెల్' చాలా కాలం వాడితే
పరమ బోరుకొడ్తుంది..!
STOP


మీ విజయంలో సగభాగం నాకూ దక్కుతుందన్నారుగా..
అందుకే నా వంతు షీల్డ్‌ని ఇక్కడ పెట్టుకుంటున్నా!!
అదిగో అవార్డు రచయిత


తాగుబోతు మొగుణ్ణి మార్చుకో అని చెప్పింది ఇలా కాదే!!


ఈ మధ్య బుర్రను ఉపయోగించడం లేదంటే
ఏమిటో అనుకున్నా.. నిజమేనోయ్..!


పసుపు కొమ్ము కూడా తాళితో సమానమంటున్నారుగా..
అదే తీసుకెళ్ళి మీ తాగుడుకు తాకట్టు పెట్టుకోపొండి!!

# 'సుందర' నీవంటి దివ్య స్వరూపము...



ఎన్.డి.ఎస్.వి.నాగేశ్వర రావు
9987542133

**"రాంబాబు అని అందరూ పిలిచే మా అన్న గారి అబ్బాయి రామచంద్రరావుకి ముప్పై నాలుగేళ్లు. అమెరికాలో పేద్ద ఉద్యోగం. మంచి పొడవూ, అందం అన్నీ ఉన్నాయి. నీ ఎరికలో ఏదైనా మంచి సంబంధం ఉంటే చెబుదూ..." అంటూ సుబ్రహ్మణ్యం చెవిలో ఉదయాన్నే ఫోన్ చేసి ఊదాడు రాజారావు.**

"ముప్పై నాలుగేళ్లు అంటున్నావ్. ఇంకా ఎందుకు పెళ్లి కాలేదంటావ్? ఏవైనా లోపమా?... లేక లవ్ ఫెయిల్యూరా? మరీ కాక ఇంకెవరినైనా తగులుకుని వదిలేసాడా?" మొహమాటం లేకుండా అడిగేశాడు సుబ్రహ్మణ్యం.

పెళ్లి సంబంధాలు చూడాలంటే, ఆ మాత్రం అన్ని వివరాలు తెలియాలి. లేదంటే... తర్వాత ఏమైనా తేడా వస్తే, అమ్మాయి తరపు వాళ్ళు చీల్చి చెండాడేస్తారు.

"అబ్బే!... అలాంటివి మా ఇంటా వంటా లేవు. చెప్పానుగా మావాడు అందంగానే ఉంటాడని."

"మరైతే ఎందుకు పెళ్లి కాలేదు అంటావు?"


"అదో పెద్ద కథ!..."

"చూసావా! ఇప్పుడే ఏమీ లేవు అన్నావ్. అంతలోనే మళ్లీ పెద్ద కథ అంటున్నావ్! పూర్తిగా చెప్పు నాయనా రాజారావూ...."

"పెద్ద కథంటే మరీ పెద్దది కాదనుకో.... కానీ అలా అని అంత విషయమూ లేదు. కొన్ని కొన్ని అలా కలిసి, పెళ్లి కాలేదు అంతే!...."

"ఆ కొన్ని కొన్ని ఏంటో చెప్పవయ్యా మగడా!"

"అంటే మా ఇంట్లో అందరి పేర్లు పెద్దవి కదా! ఆ విషయం నీకు తెలుసు. మా వాడి పేరు కూడా అలాగే చాలా పెద్దదిగా పెట్టారు. అందువల్ల ఆ పేరు ఎవరూ పలకలేక ముద్దుగా రాంబాబు అని పిలవడం మొదలు పెట్టారు. దానితో ఎవరైనా పేరు అడిగితే, ఒకసారి రాంబాబు అని, మరొకసారి రామచంద్ర రావు అని, ఇంకోసారి చిదానంద సుబ్రహ్మణ్య పరమేశ్వర రామచంద్రరావు అనీ... ఇలా చెప్తూ ఉంటే వాడి మీద, వాడి పేరు మీద అనుమానం వచ్చి, కొన్ని సంబంధాలు ఆగిపోయాయి."



"ఇదేదో వింతగా ఉందయ్యా.... సరేలే... ఇంకా...."

"ఇంకా అంటే... అబ్బాయి పొడవు అని చెప్పాను కదా!... వాడి పక్కన అమ్మాయిలే కాదు... వాడి అమ్మానాన్న నుంచున్నా పొట్టిగానే కనిపిస్తున్నారు. అందుకని కూడా సంబంధాలు ఆగిపోయాయి. "

"ఇది నిజమేనయ్యోయ్! ఒక స్థాయికి మించి పొడవుంటే, అమ్మాయి దొరకడం కష్టమే... ఇంకేంటి?..."

"చెప్పానుగా అందంగా ఉంటాడని. అందుకని తనకన్నా అందమైన, తనలాగే చదువుకున్న అమ్మాయి కావాలి అని చాలా కాలం వెతికాడు.

అందం ఉంటే చదువు కుదరలేదు. చదువుంటే అందం కుదరలేదు. ఈ రెండూ ఉంటే పొడవు కుదరలేదు. మొత్తానికి మా వాడికి పెళ్లి కుదరలేదు."

"విషయం ఏమైనా గానీ.... నీలో ఒక కవి కనిపిస్తున్నాడు!"

"ఆ చెప్పడం మరిచా... మా వాడికి యీ 'కపిత్వం' కూడా ఉంది. తను ఒక పెద్ద కవిని అని, తన భావాలు అందరూ అర్థం చేసుకోలేరు అని... ఏవేవో కవితలుగా పుంఖానుపుంఖాలుగా రాసి, సోషల్ మీడియాలో జనాల మీదకి వదిలేస్తూ ఉంటాడు. వాడి కవిత్వానికి భయపడి కొన్ని సంబంధాలు దూరం అయ్యాయి."


"మీ వాడిలో చాలా విషయం ఉందయ్యా!" కాస్త వెటకారంగానే అన్నాడు సుబ్రహ్మణ్యం.


"అదే కదా ఇప్పుడు కొంప ముంచుతోంది... అవును కొంప అంటే గుర్తొచ్చింది. మావాడు అమెరికాలో ఇల్లు కూడా కొనుక్కున్నాడు."

"ఇంకేం మరీ మంచిది. కనీసం అందుకైనా సంబంధం కుదిరి ఉండాలి కదా...."

"అంటే... అక్కడ ఇల్లు కూడా కొనుక్కున్నాడు అంటే భవిష్యత్తులో ఎప్పటికీ ఇండియా రాడు... అని భావించి, మరికొన్ని సంబంధాలు దూరం అయ్యాయి."

"ఏమిటోనయ్యా!... మీ వాడి విషయంలో పాజిటివ్ పాయింట్లు అన్నీ నెగిటివ్ పాయింట్లుగా మారిపోతున్నాయి. ఇలాంటప్పుడు మరి ఎలాంటి సంబంధం కావాలి."




"ఆ మరో విషయం. మా వాడికి మొన్నటిదాకా కాస్త కుల పిచ్చి కూడా ఉంది..."

"ఓహో అది కూడానా?!... అప్పుడు మీ కులంలో వాళ్ళు ఎవరో ఒకరు దొరికి ఉండాలి కదా!"

"వాడి కర్మానికి అది కూడా జరగలేదు."

"ఇంకప్పుడు మీ వాడికి ఎలాంటి అమ్మాయి కావాలంటావ్?"

"అంటే... ఇలాంటి అలాంటి అంటూ కండిషన్లు పెట్టడానికి, ఇప్పుడు మా వాడి కండిషన్ ఏమీ బాగాలేదు. "

"అదేంటీ?... ఏమైనా జబ్బు వచ్చిందా?... ఆ విషయం నువ్వు ఇంతవరకు చెప్పనేలేదు."

"జబ్బు అంటే జబ్బు కాదు! పెళ్లి కాలేదన్న ఫ్రస్ట్రేషన్ వల్ల కాస్త డిప్రెషన్‌లో ఉన్నాడు."

"ఓహో! అమెరికాలో డిప్రెషన్ అంటారేమో... మన దగ్గర అయితే పిచ్చని, తింగరోడని కూడా అంటారు కదా! సరేలే ఏదైతేనేం, ఇప్పుడు ఎలాంటి అమ్మాయి కావాలి?"

"చెప్పానుగా.... ఏ విధమైన కండిషన్లు లేవు. ఇంకా లేట్ అయితే ఎక్కడ మరో అబ్బాయిని పెళ్లి చేసుకుంటాడో అని భయపడి చస్తున్నారు వాడి అమ్మా నాన్న.... అందుకని అమ్మాయి అయితే చాలు!... కట్నాలు కానుకలు అన్నీ ఎదురు ఇచ్చుకుంటాడు... అమ్మాయిని పువ్వుల్లో పెట్టి చూసుకుంటాడు. కాస్త తొందరగా సంబంధం వెదికి పెట్టు నాయనా!" బ్రతిమాలాడు రాజారావు.

"సరే.... ఇంత దిగి వచ్చాడూ అంటే నేను ప్రయత్నం చేస్తాను. కానీ చాలా సందర్భాల్లో వింటూ ఉంటాముగా – అరగంట క్రితం హార్ట్ ఎటాక్ వచ్చిన వాడిని హాస్పిటల్‌కి తీసుకొస్తే, మీరు ఒక గంట క్రితం తీసుకొస్తే పేషెంట్ బతికేవాడు అని చెప్పినట్టు... మీ వాడికి ఈ జ్ఞానోదయం పదేళ్ల క్రితం వచ్చి ఉంటే, ఈపాటికి పిల్లల్ని స్కూల్‌కి తీసుకెళ్తూ ఉండేవాడు.... సరేలే జరిగిందేదో జరిగింది... నా ప్రయత్నం నేను చేస్తాను. కనీసం మీ వాడి కోసం కాకపోయినా... నీ కోసం చేస్తా!" హామీ ఇచ్చాడు సుబ్రహ్మణ్యం.

"కొంప ముంచేస్తావ్ నాయనా!... నా కోసం పిల్లని చూస్తే మా ఆవిడ నన్నూ, నిన్నూ కలిపి చంపేస్తుంది.... చూసేదేదో కాస్త ఆ అబ్బాయికి సంబంధం చూడు సరేనా..." భయపడుతూ చెప్పాడు రాజారావు.





# నవ్వులాట


గాంధీ మనోహర్, 98490 51846

## నివురు గప్పిన తప్పు

**కొం**డబాబు పెద్దగా చదకపోయినా... యు ట్యూబ్‌లో పాడ్‌కాస్ట్ లు, మోటివేషనల్ స్పీచ్‌లు, స్వామీజీల శ్రీరంగనీతులు ఇలా... నానా చెత్త సారీ... నానా రకాల వీడియోలు చూసీ చూసీ... మనుషుల సైకాలజీ ఏంటో బ్రెయిన్‌లో నిల్వ చేసుకున్నాడు.

ఆయన చెప్పిన డైలాగులు తన మనసుకు బాగా హత్తుకున్నాయి. దాంతో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు.

కొండబాబుది స్వతహాగా బాగా డబ్బుగల ఫ్యామిలీ. పైగా నెలకు లక్ష రూపాయలు సంపాదించే ఏదో జాబ్ చేస్తున్నాడు.




పెళ్లి వల్ల బాధే తప్ప సుఖం లేదని తెల్సుకున్న సదరు కొండబాబు ఏజ్ థర్టీ త్రి ప్లస్ అనగా ముప్పై సంవత్సరాల మూడు నెలలు అయినా పెళ్లి చేసుకోకుండా బ్రహ్మచారిగానే ఉండిపోయాడు.

నిన్నటిరోజు అనుకోకుండా యు ట్యూబ్‌లో ఓ మహానుభావుడు పెళ్లి గురించి ఎమోషనల్‌గా చెప్తూ, పెళ్లి చేసుకోనివాడి జీవితం వేస్ట్ అనీ, మనిషన్న వాడు ప్రతి ఒక్కడూ పెళ్లి చేసుకోవాలనీ, అప్పుడే మనిషి పుట్టుకకు సార్థకత అనీ... ఇలా అతగాడు నోటికొచ్చినట్టు చెప్పడం కొండబాబు విన్నాడు.

ఆ మహానుభావుడి స్పీచ్‌కు కొండబాబు యమ కనెక్ట్ అయిపోయాడు.

ఈ కారణంగా కొండబాబును పెళ్లి చేసుకోడానికి అమ్మాయిలు క్యూలో వున్నారు. కానీ, కొండబాబు పెళ్లికాని అమ్మాయిలను చేసుకోడానికి ఇష్టపడం లేదు. భర్త చనిపోయిన మహిళలు అనగా విడోలు గానీ, లేదా డివోర్సీ అనగా విడాకులు తీసుకున్న మహిళామణులను మాత్రమే పెళ్లి చేసుకోవాలని డిసైడ్ చేసుకున్నాడు.

కొండబాబు ఈ నిర్ణయం ఏదో ఆషామాషీగా తీసుకోలేదు. యు ట్యూబ్‌లో సైకాలజీకి సంబంధించి పుంఖాను పుంఖాలుగా తను చూసిన వీడియోల ప్రభావం... దీని మీద దండిగా వుంది. పైగా ఎంతో ముందు చూపుతో ఈ డిసిషన్ తీసుకున్నాడు.

పెళ్లి అయిన ఆడవాళ్ళ కంటే విడోలకు గానీ, లేదా డివోర్స్ తీసుకున్న మహిళలకు గానీ భర్త యొక్క వ్యాల్యూ ఏంటో తెల్సి వుంటుందనీ, అలాంటి వాళ్ళని మగాడు పెళ్లి చేసుకుంటే లైఫ్ లాంగ్ సుఖమయ జీవితం గడపొచ్చని కొండబాబు ప్రగాఢ విశ్వాసమూ మరియు నమ్మకం.

డివోర్స్‌డ్ లేడీసు, విడోల కోసమే వెలసిన 'నీడలేని ఆడది డాట్ కాం' అనే వెబ్ సైట్‌లో వెతికాడు. అందులో వున్న ఆంటీలు అందరూ అందంగా వున్నారు... భార్యలు అందంగా వుంటే భర్త మనశ్శాంతిగా ఉండలేడని తను యు ట్యూబ్‌లో చూసిన ఓ వీడియో గుర్తుకు వచ్చి ఆ వెబ్ సైట్ క్లోజ్ చేశాడు.

ఇలాంటిదే మరో వెబ్‌సైట్ 'విధి వంచితురాలు డాట్ కాం' లో వెతికాడు. అందులో అభిసారిక అనే అందంగా లేని ఓ విడో తనకి నచ్చింది. అందులో ఆమె ఫోన్ నెంబర్ ఉండడంతో వెంటనే కాల్ చేసి మాట్లాడాడు.


ఆమె కూడా కొండబాబుతో బాగా మాట్లాడింది. రేపు ఎక్కడైనా కలుద్దాం అని కొండబాబు అనడంతో అభిసారిక డన్ అంది.

మరుసటిరోజు అభిసారిక, కొండబాబు ఇద్దరూ ఓ రెస్టారెంట్ కల్సుకున్నారు.

ముఖ్యంగా డివోర్స్‌డ్ వుమెన్ కంటే విడో లేడీస్ కు భర్త యొక్క ప్రాశస్త్యం కాస్త ఎక్కువ తెలుస్తుంది అని కొండబాబు నమ్ముతాడు. ఎందుకంటే భర్తలేని లోటు వాళ్ళకు తెల్సినంతగా... విడాకుల తీసుకున్న అతివలకు తెలీదు. ఈ విషయం ఇందాక అభిసారికతో కొండబాబు మాట్లాడిన పదినిమిషాల్లోనే ప్రూవ్ అయింది.

మీ గతం... ఐమీన్ మీ పెళ్లి... మీ భర్త చనిపోవడం... ఇలాంటివి అడిగి వాటి జ్ఞాపకాలతో మిమ్మల్ని బాధ పెట్టడం నాకు ఇష్టం లేదు... కాబట్టి అలాంటి చచ్చు ప్రశ్నలు మిమ్మల్ని నేను అడగను. సో... ఇక డైరెక్ట్‌గా పాయింట్ కు వచ్చేస్తాను!" అని కొండబాబు అన్నాడు.

మా పెళ్లి అయిన రెండు నెలలకే మా ఆయన చనిపోయాడు. మా అమ్మా నాన్నలను కాదని మా ఆయన్ను పెళ్లి చేసుకున్నాను. ఆ




కోపంతో నా పేరెంట్స్ నా గురించి పట్టించుకోవడం మానేశారు. ఇపుడు దిక్కులేని ఓ అనాథగా బతుకుతున్నాను!" అని అంది అభిసారిక కన్నీళ్లు తుడుచుకుంటూ.

"అభిసారికగారు!... నేను ముందే చెప్పాను. నాకు మీ గతం గురించి అనవసరం. ఆ వేస్టు మ్యాటర్ పక్కన పెట్టి ఇప్పుడు మన తక్షణ కర్తవ్యం ఏంటో చెప్పండి." అని నాటకీయంగా అన్నాడు కొండబాబు.

"ఏం చేద్దామో... మీరే చెప్పండి!... ఇలాంటి విషయాల్లో మగాళ్ల నిర్ణయమే కరెక్ట్!" అని సిగ్గుపడుతూ అంది అభిసారిక.

"వచ్చేనెల తొమ్మిదో తేది మహత్తరమైన ముహూర్తం వుందట. ఆ రోజు మనం పెళ్లి చేసుకుందామా?" అని అడిగాడు కొండబాబు.

"మీ ఇష్టం..." అని కొండబాబు కళ్ళల్లోకి చూడలేక సిగ్గుల మొగ్గ అయింది అభిసారిక.

చాలాసేపు ఇద్దరూ మాట్లాడుకున్న తర్వాత ఇంటికి వెళ్తూ అభిసారికను ఆమె ఇంటి దగ్గర కొండబాబు తన కారులో డ్రాప్ చేస్తానన్నాడు.

"అవన్నీ పెళ్లి అయ్యాకే!" అని... కొంటెగా నవ్వుతూ, వయ్యారంగా నడుచుకుంటూ వెళ్ళిపోయింది అభిసారిక.

వెళ్తున్న అభిసారికను చూస్తూ చిన్న వయసులో ఆమె తన భర్తను కోల్పోయినందుకు బాధ పడ్డా, అలా జరగడం వల్లే ఇప్పుడు అభిసారిక తన స్వంతం అవుతున్నందుకు హ్యాపీగా ఫీల్ అయ్యాడు.

రేపు పెళ్లి అయ్యాక అభిసారికను 'అభీ' అని ముద్దుగా పిలవాలని అప్పుడే నిర్ణయించుకున్నాడు కొండబాబు.

మరుసటిరోజు అభిసారికకు కొండబాబు ఫోన్ చేసి సినిమాకు వెళ్దామని అంటే ముందు నో అన్నా తర్వాత చాలా సేపు కన్విన్స్ చేశాక సరే అంది.

ఇది మొదలు ఇద్దరూ పదిహేను రోజుల పాటు, పార్కులు, సినిమాలు, రెస్టారెంట్లు చెడ తిరిగేశారు.

పెళ్లి ఇంకో మూడు రోజులు ఉందనగా అభిసారికకు కొండబాబు ఫోన్ చేస్తే... తన నంబర్ బ్లాక్ చేసినట్టు తెల్సింది.


అభిసారిక ఇంటికి కొండబాబు వెళ్లి చూస్తే తాళం వేసి వుంది.

అభిసారిక గురించి పక్కింటి వాళ్ళు చెప్పిన పచ్చి నిజాలు విని కొండబాబు కళ్ళు బైర్లు కమ్మాయి.

అభిసారిక పెళ్లి అయిన మూడు నెలలకే తన ప్రియుడితో కల్సి తన భర్తను చంపిందనీ, కానీ, ఆమె ప్రియుడికి అభిసారిక మీద వున్న ప్రేమతో ఆ మర్డర్‌తో ఆమెకు ఏమాత్రం సంబంధం లేదని చెప్పి, ఆ నేరాన్ని పూర్తిగా తన మీదే వేసుకుని జైలుకు వెళ్ళాడనీ, అతను ఇంకో రెండు సంవత్సరాల వరకు రాడనుకున్న అభిసారిక అంతవరకు ఎవరినైనా పెళ్లి చేసుకుందామనుకుందనీ... కానీ జైలులో ఆమె ప్రియుడి సత్ ప్రవర్తన మూలంగా ముందుగానే విడుదల చేశారనీ, నిన్న సదరు ప్రియుడు రావడంతో ఆమె ఇల్లు ఖాళీ చేసి వాడితో వెళ్ళిపోయినట్టు చెప్పారు.

ఒకవేళ అభిసారికను తను పెళ్లి చేసుకుని ఉండుంటే ఏమి జరిగి ఉండేదో ఊహించుకుని... మొదటి వేవ్‌లో కరోనా వచ్చిన పేషంట్‌లా భయంతో గజగజ వణికిపోయాడు కొండబాబు.






మాట తెచ్చిన తంట!
DAYAKAR
సార్! ప్రముఖ నటి సుందరి గారు మన గాయపడిన సైనికులను పరామర్శించడానికి వచ్చారు!
వెంటనే రమ్మనండి!!
వార్డులోకి పదండి మేడమ్!
మీరు రావటం వలన గాయపడిన సైనికుల మనోధైర్యం పెరుగుతుంది మేడమ్!
థాంక్యూ డాక్టర్!!
మీరే నిజమైన హీరో... ఇంతకీ మీరు ఎంతమంది శత్రువులను చంపారు?
నలుగుర్ని!
ఎలా చంపారు?
గన్‌తో!
ఏ చేత్తో గన్ కాల్చారు?
ఇదిగో... ఈ కుడి చేత్తో!
CONTINUE



మీ ధైర్యానికి...
కాల్చిన మీ చేతిపైన నాలుగు ముద్దులు!
ప్చ్...
ఇది నా ఎడమ చెయ్యి-
ఈ చెయ్యితో అరుగురిని చంపాను!!
DAYAKAR
నీ ఎడమ చెయ్యి పైన ఆరు ముద్దులు
ప్చ్. ప్చ్...
ఈ అందమైన నటి సైనికుల మనో ధైర్యం
పెంచడం కోసం ఏ చెయ్యి తో అయితే కాల్చి చంపారో -
అదే చెయ్యి పైన అన్ని ముద్దులు పెట్టుకుంటూ వెళ్తుంది .....
ప్చ్... ప్చ్...
యుద్ధంలో
మీరెంతమందిని చంపారు?
ఇరవైమందిని!
వావ్! ఇరవైమందినా?!..
ఎంత వీరత్వం!
వాళ్ళని ఎలా చంపారు?
కొరికి!
END



# పరిమళ కోసం నా ప్రేమ పాట్లు

నల్లపాటి సురేంద్ర
9490792553

దుబాయ్ వచ్చి చాలా ఏళ్లు అవుతోంది. ఇక్కడకు వస్తే ఉన్న దరిద్రం పోతుందని అనుకున్నా... కానీ లేని దరిద్రాలు చాలా తగులుకున్నాయి. అయితే ఇన్ని అగచాట్ల మధ్య కూడా ఏదో మేలుకొలుపు. ఒక ఆశ... ఒక ఊరట. నేను దుబాయ్ ఎవరి కోసం వచ్చానో, ఎందుకోసం వచ్చానో మీకు చెప్పాల్సిందే...



"పరిమళ! ఆ పేరే ఓ మత్తు. ఎవరికైనా పట్టాల్సిందే ఆమె మాటల గమ్మత్తు..."

ఇలాంటి కవితలు తన కోసం నేను చాలా రాశాను. తను మా ఇంటి దగ్గర్లోనే ఉండేది. నేను చూస్తే చూసేది. నేను నవ్వితే నవ్వేది. ఎంత మంది ఆమె వైపు చూస్తున్నా, ఎందుకో ఆమె కళ్లు నా మీదే ఉండేవి. ఆమె మనసులో నా పై ఏదో ఉందని నేను భ్రమ పడ్డాను. అందుకే అప్పటి నుండీ ప్రతి రోజూ ఆమె వెంటే సాగేది నా పయనం.

చాలా రోజుల క్రితం జరిగిన ఓ ముచ్చట. ఆ రోజు ఏం జరిగిందంటే...

"టైమ్ పదవుతోంది. లేవరా అడ్డగాడిద!" అని అమ్మ తిట్లతో, నాన్న బూతు పురాణంతో మేల్కొన్నాను.

అప్పటికి నిద్రమత్తు ఇంకా ఏమీ వదలలేదు. నా కలల తీరంలో నేను తేలియాడుతున్నాను.

వెంటనే చెల్లి వనజ నుండి ఓ అరుపు.

" రేయ్! పరిమళకి పెళ్లి చూపులు రా అన్నయ్య!" అనడంతో నా మత్తు వదిలిపోయింది.

ఇంతకీ నా చెల్లికి పరిమళ ఎలా తెలుసు... అనే కదా మీ అనుమానం!... నా చెల్లి స్నేహితురాలి స్నేహితురాలి స్నేహితురాలికి... ఈమె స్నేహితురాలు అన్నమాట! ఎంత గొప్ప స్నేహమో అని ఆశ్చర్య పోతున్నారా?... అట్టే ఆశ్చర్యపోకండి. ఇలాంటి ట్విస్టులు చాలా ఉన్నాయి ఈ కథలో...

ముందు నా చెల్లి చెప్పేది నిజం అవునా? కాదా! అని పరిపరివిధాలు ఆలోచించి, ఆఖరికి నా స్నేహితులకు ఫోన్ చేసి, నిజాన్ని రూఢీ చేసుకున్నాను.


ఆ తర్వాత వెంటనే లేచి కూర్చున్నాను.

అమ్మ "టిఫిన్ తినేసి వెళ్లరా నాయనా!" అంటున్నా కూడా వినిపించుకోకుండా సైకిల్ మీద స్పీడుగా బయలుదేరాను.

## ఈ నెల 'దినం'




**వరల్డ్ క్యాన్సర్ డే-ఫిబ్రవరి,4**




అది పరిమళ వాళ్ల ఇల్లు. ఆయాసపడుతూ వచ్చిన నన్ను ఆమె తండ్రి చూసి– "ఏంట్రా సూరి. ఎండలో ఇంత కంగారుగా వచ్చావు? మజ్జిగ తాగుతావా?" అని అడిగే సరికి నాకు చెమటలు పట్టాయి. కానీ ఇంతలోనే ఇంటి లోపల నుండి... "ఈ రోజు ఇంట్లో పెరుగు నిండుకుంది... మజ్జిగ చిలకడం కుదరదు!" అని పరిమళ వాళ్ల అమ్మ కేకేయడంతో... అంత పెద్ద కేకకి నేను కూడా ఉలిక్కిపడ్డాను.

నిజం చెప్పాలంటే, నాక్కూడ పరిమళ వాళ్ల నాన్న కన్నా... వాళ్ల అమ్మ అంటేనే భయం. ఆమె గొంతుకి ఎంత మగాడైనా భీతిల్లి చావాల్సిందే. కానీ ఆమె గోల నాకెందుకు అనుకుంటూ, నేను వచ్చిన విషయం, పరిమళ నాన్నతో చెప్పాను.

" ఈ రోజు పరిమళ పెళ్లి చూపులు కదా! ఇంట్లో మీకు ఎడతెరిపిలేని పనులు ఉంటాయి కదా! మీకు సహాయంగా ఉండేదుకు వెళ్లమని అమ్మ చెప్పింది! కానీ వచ్చేసరికి ఆలస్యమైంది. ఇంతకీ ఏం జరిగింది?... పెళ్లి కొడుకు ఏం చేస్తున్నాడు. మనకు తగిన సంబంధమేనా?" అని అన్నాను.



"అబ్బాయి బాగున్నాడు. కానీ సరైన ఆస్తి, పాస్తీ, పురుగు, పుట్రా, మట్టీ, మశానం ఏమీ లేదు... కానీ ఇటీవలే దుబాయిలో మంచి ఉద్యోగం వచ్చిందట! బతకడానికి ఏదో ఒకటి చేయాలి కదా అన్నాడు. ఏ ఉద్యోగం సద్యోగం లేనివాడికి ఇచ్చి, రేపు అది కష్టాలు పడుతుంటే చూడడం కన్నా... జీవితం మీద క్లారిటీ ఉన్న ఇలాంటి వాడికే ఇవ్వడం బెటర్ అని నా అభిప్రాయం!... అయితే ఇంకా ఈ సంబంధం గురించి ఏ నిర్ణయమూ తీసుకోలేదు. ఇంకా మంచి సంబంధాలు వస్తే... అందులో నుండి బెస్ట్ సంబంధం ఎంపిక చేసి... నా బంగారు తల్లికి తగ్గ వరుడిని కానుకగా ఇస్తాను! అని తెలివిగా మాట్లాడాడు! 'వరుడిని కానుకగా ఇవ్వడానికి... వాడేమైనా సంతలో దొరికే వస్తువా?' అని మనసులో అనుకున్నాను.

పరిమళ వాళ్ల నాన్న మాట విన్నాక...ఒక విషయం నాకు అర్థమైంది. పరిమళను పెళ్లి చేసుకోవాలనుకుంటే మంచి మనసే కాదు... మంచి ఉద్యోగం కూడా ఉండాలని.

నాకు ఇప్పుడు రెండే లక్ష్యాలు కనిపించాయి. ఒకరు పరిమళ. మరొకటి ఉద్యోగం.

అందుకే ఎప్పుడూ ధైర్యం చేయని నేను, ఇప్పుడు ధైర్యం చేస్తున్నా. తొలిసారి విదేశాలకు వెళ్లాలని డిసైడ్ అయ్యా.

అప్పుడే మా ఊరిలో కొత్తగా పాస్ పోర్టులు, వీసాలు చేయించే బుచ్చిబాబు అనే బ్రోకర్ ద్వారా వివరాలు మొత్తం తెలుసుకున్నాను.


వాడి సహాయంతోటే ఇప్పుడు నేనూ దుబాయ్ వెళ్లాలని తీర్మానించుకున్నా.

అక్కడ అయ్యే ఖర్చు, నాకు వచ్చే జీతం... ఇలా మొత్తం వివరాలన్నీ కూపీ లాగాను. ఇలాంటి విషయాలు కూపీ లాగడంలో నా రూటే సెపరేటు. అయితే ఇదంతా ఎందు కోసం?... పరిమళ కోసమే కదా?!

రేపు బాగా సంపాదించి.. పరిమళను పెళ్లి చేసుకొని తనతో ఒక పిల్లాడిని కంటే చాలు. నా జీవితం ధన్యమైనట్లే కదా!... అందుకోసమే ఈ దిక్కుమాలిన పాట్లు అన్నీ. కానీ పరిమళ ప్రేమ కోసం ఎన్ని పాట్లు పడినా తప్పులేదని నాకు నేనే సర్ది చెప్పుకున్నాను

ఇంట్లో వాళ్లకు కూడా దుబాయ్ వెళ్తున్నానని, బాగా సంపాదించి జీవితంలో స్థిరపడాలని ఉందని చెప్పాను.

నా మాటలకు మా అమ్మా, నాన్న మొదట ఆశ్చర్య పోయారు... తర్వాత ఆలోచనలో పడ్డారు.... తర్వాత నవ్వారు... ఆ తర్వాత ఏడ్చారు... కానీ ఇప్పటికైనా నాలాంటి సోమరి పోతుకి మంచి బుద్ధి పుట్టినందుకు, వాళ్ల కష్టాలు తీర్చడానికి దుబాయి వెళ్లి ఉద్యోగం





చేయాలనే నిర్ణయం తీసుకున్నందుకు చాలా ఆనందపడ్డారు.

నేను దుబాయ్ వెళ్లడానికి కావాల్సిన డబ్బు సమకూర్చడం కోసం అమ్మ నగలు తాకట్టు పెట్టింది. నాన్న ఇల్లు తనఖా పెట్టాడు. చెల్లి పై చదువులు ఒక సంవత్సరం వాయిదా వేస్తానంది. అమ్మో! వీళ్ల సెంటిమెంటు తట్టుకోవడం నా వల్ల కాదు అనిపించింది. అబ్బబ్బా.. ఏం సెంటిమెంటురా దేవుడా!

ఏదైతేనేం... వీళ్లు ఈ సెంటిమెంటుతో ఇచ్చిన డబ్బుతోనే కదా రేపు దుబాయ్ వెళ్లి నేను సంపాదించి, పరిమళను పెళ్లి చేసుకొనేది అనుకున్నాను.

✦✦✦




ఆ రోజు నేను మొదటిసారి దుబాయిలో దిగాను. తెలియని దేశం... అర్థం కాని భాష!

నాకు జిగిరీ దోస్తు బ్రోకరు బుచ్చి ద్వారా ఉద్యోగంలో చేరినా సరే... ఇక్కడ మాత్రం అనుకోని ఇబ్బందులు మమ్మల్ని జలగల్లా వెంటాడేవి. అవి కూడా అలాంటి ఇలాంటి ఇబ్బందులు కాదు... రాస్తే ఓ పురాణమే అవుతుంది. వీళ్లు చెప్పే పని ఒకటి. చేయించే పని ఒకటి. అయినా డబ్బులు బాగానే ఇస్తున్నారు కాబట్టి, కుక్కిన పేనుగుల్లా చేసేవాళ్లం.

కానీ ఇక్కడకు రావడం మాత్రమే మన చేతిలో ఉంది.. వెళ్ళడం మన చేతిలో లేదు! అనే విషయం ఆలస్యంగా అర్థమైంది.

జీతం తీసుకుంటున్నా కూడా ఏదో తెలియని నొప్పి మనసులో ఉండేది. ఏదో చేసేందుకు వస్తే, మరేదో జరిగిందని తలుచుకుంటూ ఈ పరిస్థితికి నవ్వాలో, ఏడ్వాలో నాకే అర్థం కాలేదు. కానీ మనసులో ఒకటే ఊరట. ఎప్పుడూ ఊర్లో దోస్తులకు ఫోన్ చేసినా... పరిమళకు ఇంకా పెళ్లి కాలేదనే వారు చెబుతుండేవారు. ఈ ఒక్క మాట చాలు... నేను పడిన కష్టాలన్నీ మర్చిపోవడానికి అని మనసులో అనుకొనేవాడిని.

అయిదేళ్లు గడిచిపోయాయి...

ఆ రోజు తొలిసారిగా మా ప్రాజెక్టు మేనేజరు– "మీరు మీ దేశం వెళ్ళవచ్చు!" అని చెప్పగానే... కొండంత ఆనందం హృదయాన్ని చుట్టేసింది.

ఇప్పుడు నా దేశాన్నీ, నా పరిమళను చూడటానికి వెళ్తున్నా అని నాకు నేనే పదిసార్లు మనసులో చెప్పుకోసాగాను. ఇంట్లో వాళ్ళకి ఫోన్ చేసి "నేను వస్తున్నా" అని చెప్పాను.

"ఇప్పుడు నేను ఎయిర్ పోర్ట్ లో ఉన్నా.. రేపు రాత్రికి మీ ముందు ఉంటాను!" స్నేహితులకు ఫోన్ అని చెప్పాను.

కానీ ఎవరినీ పరిమళ గురించి మాత్రం అడగలేదు.

ఇప్పుడు నేను విమానాశ్రయంలో ఉన్నాను.

ఇప్పటి వరకూ నేను ఫోనులో మాట్లాడిన సంభాషణ అంతా నా ఎదురుగా కూర్చొని ఉన్న వ్యక్తి విన్నాడు! నేను తనను చూసి ఓ చిరునవ్వు నవ్వాను.

"తెలుగు వారిలా ఉన్నారే" అన్నాడు!

"అవును!" అన్నాను. ఇక చూస్కో నా సామిరంగా. దేశం కాని దేశంలో ఇద్దరు తెలుగోళ్లు కలవాలి గాని వారి మధ్య ఉండే పలకరింపులు, వేసుకొనే ఛలోక్తులు మామూలుగా ఉండవు. కొందరు అయితే అన్న, మాయ్య, తంబీ, తమ్ముడూ, గురూ... లాంటి పదాలతో లేని వరసలు కూడా కలిపేసి ఆత్మీయంగా మనతో అల్లుకుపోతారు. ఇక ఇప్పుడు నన్ను కలిసిన వ్యక్తి కూడా ఈ విషయాలలో దేనికీ తీసిపోడు.

కానీ ఆశ్చర్యపరిచిన విషయం ఏమిటంటే, మా ఇద్దరిదీ ఒకే మండలం.. అలాగే పక్క పక్క ఊర్లు కూడా! చాలా ముచ్చటగా అన్పించింది మా ఇద్దరికీ.

తను ఎందుకు దుబాయ్ వచ్చాడో చెబుతున్నాడు. ఇదే క్రమంలో మాటల మధ్యలో 'పరిమళ... ఆ పేరే మత్తు... ఎవరికైనా పట్టాల్సిందే గమ్మత్తు' అన్నాడు.

నేను షాక్ తిన్నాను. ఇది పరిమళను ఆటపట్టిస్తూ నేను రాసిన ఓ పేరడీ కవిత. ఇతగాడికి ఎలా తెలిసిందో నాకు అర్థం కాలేదు. అతడు పరిమళ పేరు పలుకుతున్నప్పుడల్లా, నాకు కరెంట్ షాక్ కొట్టినట్లు అనిపించేది.

"నాకు పరిమళ అంటే చాలా ఇష్టం. ఓ రోజు నాకు ఈ కవిత ఒకటి వాట్సాపులో వచ్చింది. వెంటనే కనెక్ట్ అయ్యాను. ఆ నెంబరుకి ఫోన్ చేశాను. పరిమళ నాన్న ఫోన్ ఎత్తాడు. తర్వాత నేను పరిమళను చూశాను. తననే పెళ్లి చేసుకోవాలని అనుకున్నాను. కానీ వాళ్ల నాన్న ఒక కండీషన్ పెట్టాడు. డబ్బు బాగా సంపాదిస్తేనే, పిల్లను ఇస్తానన్నాడు. వెంటనే చేసేది ఏమీ లేక దుబాయ్ వచ్చాను!" అన్నాడు. తర్వాత పరిమళ ఫోటో చూపించాడు.

ఆ ఫోటో చూశాక నా గుండె ఆగిపోయింది.

అవును! ఆమె నిజంగా పరిమళే. తెల్ల మొహం వేశాను నేను.

నేను ఈ ఆశ్చర్యంలో నుండీ తేరుకోక ముందు.. మరో ఆశ్చర్యం జరిగింది.

మా ఇద్దరికీ ఎదురుగా ఉన్న సీట్లో కూర్చున్న ఓ అబ్బాయి ఫోన్ నుండి ర్యాప్ స్టైల్‌లో ఓ పాట వినిపించింది.

"పరిమళ.. పరిమళ.. పరిమళ.. నువ్వే నా పదనిసల వెన్నెల" అంటూ సాగిన ఆ పాటను విన్నాక, వెళ్లి అతగాడిని కూడా తగులుకున్నాం. చిత్రమేంటంటే... ఈ పాట కూడా పరిమళ కోసం నేను రాసిందే. ట్యూన్ కూడా నేనే కట్టి పాడాను. ఇప్పుడు ఎవడి ఫోనులోనో నేను నా ప్రేయసి కోసం పాడిన పాటను, నా గాత్రంతోనే వినాల్సి వస్తుంది. హతవిధీ.. ఏ ప్రేమికుడికీ ఇంత కష్టం రాకూడదు దేవుడా అని మనసులో అనుకున్నాను. వాడి నుండి వివరాలు రాబట్టాం.

వాడూ కూడా ఫోటో చూపిస్తూ, మేం ప్రేమించిన పరిమళనే ప్రేమిస్తున్నాడని చెప్పాక తెలుసుకొని... ఖంగు తినడం ఇప్పుడు మా ఇద్దరి వంతైంది.

వాడికి అసలు విషయం చెప్పాం. కానీ తను నమ్మలేదు.


ఇలా మాలా ఇంకా దుబాయిలో ఎంతమంది ఉన్నారో.

అమ్మో..! తలచుకుంటేనే గుండె ఆవిరైపోతుంది.

## హాస్య బ్రహ్మలు

ప్రభాకర్ అంతోటి





పాలకొల్లులో 1922 అక్టోబరు 1న జన్మించిన అల్లురామలింగయ్య నాటకాల్లో చిన్న చిన్న వేషాలు వేసే ప్రయత్నం చేసారు.

పశ్చిమగోదావరి జిల్లా క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకి వెళ్లారు. గరికపాటి రాజారావు 1952లో రూపొందించిన 'పుట్టిల్లు' అనే చిత్రంలో తొలివేషం వేసారు అల్లురామలింగయ్య.

ఆయన హాస్యం దాదాపు 3తరాల సినీ ప్రేక్షకులను అలరించింది. తొలిసారిగా భక్తప్రహ్లాద నాటకంలో బృహస్పతి వేషం వేసే అవకాశం వచ్చింది ఆయనకు.

గాంధీజీ పిలుపునందుకుని క్విట్ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకి వెళ్లిన ఆయన అక్కడ కూడా తోటివారితో నాటకాలు ప్రదర్శించేవారు. మద్రాసుకు మకాం మార్చిన ఆయన సరియైన అవకాశాలు లేక, హోమియో వైద్యం ఉచితంగా చేస్తూ వేషాల కోసం ప్రయత్నాలు చేసేవారు.

అనేక అడ్డంకులు దాటుకుని చివరికి హాస్యపు తరంగంలా చిత్రసీమలో ఎదిగారు. కామెడీ చేస్తూ కామెడీ విలన్‌గా కూడా ఆయన సరికొత్త బాణీతో తెరపై నటనను ఆవిష్కరించారు. ముత్యాలముగ్గు, అందాలరాముడు, శంకరాభరణం, మాఊరికథ, మనుషులంతా ఒక్కటే తదితర చిత్రాల్లో నటించి తనకెదురు లేదనిపించారు. 1990లో పద్మశ్రీ అవార్డు, 2001లో రఘుపతి వెంకయ్య అవార్డును అందుకున్నారు.


నేను వెంటనే పరిమళ కుటుంబం పూర్వాపరాలు తెలుసుకుందామని అనుకున్నాను.

ఇలాంటి వివరాలు రాబట్టగల సమర్థుడు మా బ్రోకర్ బుచ్చి ఒకడే. అందుకే వాడికి ఫోన్ చేశాను.

"ఒరేయ్. మన పడమటలంక పెంటయ్య పాలెంలో ఉండే పరిమళ అనే అమ్మాయిని నేను ప్రేమిస్తున్నానని నీకు తెలుసు కదా. వాళ్ల నాన్న పెద్ద కాంట్రాక్టరు అని మాత్రమే నాకు తెలుసు. మా కుటుంబంతో పరిచయం ఉన్నా సరే వాళ్ల బ్యాక్ గ్రౌండ్ ఏమీ మాకు తెలియదు. వాళ్లకు సైడ్ బిజినెస్‌లు గట్రా... ఏమైనా ఉన్నాయా?" అని అడిగాను.

దానికి వాడు చెప్పిన సమాధానం విన్నాక నాకు మైండ్ బ్లాక్ అయిపోయింది.

"ఒరేయ్ సందులో సూరీ! పరిమళ వాళ్ల నాన్న, పైరవీల పరంధామయ్యకి లేని బిజినెస్‌లు ఏం ఉన్నాయిరా? కానీ ఆ మధ్యనే ఓ రెండు కొత్త బిజినెస్‌లు కూడా స్టార్ట్ చేశాడని తెలిసింది. అందులో మొదటిది మ్యారేజ్ బ్యూరో. రెండోది ఓవర్సీస్ జాబ్ కన్సల్టెన్సీ. చిత్రమేంటో తెలుసా? నేను కూడా ఆయన శిష్యుడినే. తన మ్యారేజ్ బ్యూరోకి వచ్చే అబ్బాయిలకు మొదట పరిమళ ఫోటోని చూపించడం పరంధామయ్య అలవాటు. అ తర్వాత వాళ్లకి ఉద్యోగం లేదని చెప్పి, మా కన్సల్టెన్సీకి రిఫర్ చేస్తాడు. అక్కడ నుండీ మేం కమీషన్ తీసుకొని ఈ పెళ్లి కానీ అబ్బాయిలను..





అందరినీ దుబాయ్ లేదా ఖతర్‌కి పంపిచేస్తాం. అలా విదేశాలకు వెళ్లిన వారు వర్క్ టెన్షనులో పడ్డాక పరిమళ గురించి పూర్తిగా మర్చిపోతారు. మరి నువ్వేంట్రా ఇంకా సత్తెకాలపు సత్తెయ్యలా, ఆ అమ్మాయినే పట్టుకొని వేళాడుతున్నావ్!" అనడంతో నా కళ్లు బైర్లు కమ్మాయి.

ఎంతైనా తన కోసం పేరడీలు రాసిన గుండె కదా! ఇలాంటి మాటలను తట్టుకుంటుందో లేదో నాకు అర్థం కాలేదు.

ఇంత మోసమా! అనిపించింది. అందుకే ఇండియాకి వచ్చాక, ఎయిర్‌పోర్టు నుండి ఎవరికీ ఫోన్ చేయకుండా అన్యమనస్కంగా ఇంటి దారి పట్టాను.

ఇంట్లో అమ్మా, నాన్న లేరు.




చెల్లి తన స్నేహితురాలితో పెరట్లో ఆడుకుంటుంది. నేను ఇంటి బయటనున్న మంచం మీద కూర్చున్నాను. ఇంతలో లోపలి గదిలో నుండి 'పరిమళ పరిమళ.. పదనిసల వెన్నెల' అనే పాట వినిపించింది.

నేను కోపంతో లోపలికి వెళ్లాను.

కానీ ఆశ్చర్యం, అద్భుతం, అమోఘం, అద్వితీయం, అపురూపం.. ఇలా ఎన్ని పదాలు నా వెంట వచ్చాయో నాకు తెలియదు.

నేను ప్రేమించిన పరిమళ నాకు కనిపించింది.

నన్ను చూసి నవ్వింది. తర్వాత సిగ్గుతో పరిగెత్తుకుంటూ బయటకు వెళ్లిపోయింది.

తర్వాత నా చెల్లి చెబితే గానీ నాకు తెలీలేదు. పరిమళ కూడా నన్నే ప్రేమిస్తుందని. కానీ ఆమె నాకు ప్రేమించడానికి కారణమేంటో తెలుసా? నేను రాసిన పేరడీ పాటలే. ఈ పాటల ఆడియో, టెక్స్ట్‌ఫైల్స్ అన్నీ ఓసారి నేనే తన ప్రేమ పొందడం కోసం తెగించి వాట్సాపులో షేర్ చేసేశాను. ఆమె అనుకోకుండా వాళ్ల కన్సల్టెన్సీ వాట్సాప్ గ్రూపులో ఈ ఫైల్స్ అన్ని పొరపాటుగా షేర్ కావడం వల్ల, కొన్ని వందల మంది కుర్రాళ్ళకు పరిమళ ఎవరో తెలిసిపోయింది.

ఆమె కోసం నేను రాసిన పాటలు విని, వారు కూడా ఆమె ప్రేమలోనే పడిపోయారు.

కానీ వీరందరిలో నేను లక్కీ ఫెలో... కాదంటారా మరి!

# తెలుగు మహాసభలో కార్టూన్ వైభవం!





**క**ళలకు కాణాచి సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్ర వరంలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు జనవరి 5 నుండి 7 వరకు ఘనంగా నిర్వహించారు.

ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్, గైట్ విద్యాసంస్థల చైర్మన్ కె.వి.వి సత్యనారయణ రాజుల సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగ చతుర్వేదయాగం, వేద పండితుల మంత్రోచ్ఛా రణలు, కవి సమ్మేళనాలు, చిన్నారుల సాంస్కృతిక నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ మహాసభలకు పలు రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రవాసాంధ్రులు, తెలుగు సినీ నటులు, సినీ గేయ రచయితలు పాల్గొని హాస్య, వ్యంగ్య, చమత్కార సాహి త్యంతో రక్తి కట్టించారు.

ఈ మహాసభల్లో తెలుగు కార్టూనిస్టులు ప్రదర్శించిన 150 పైగా కార్టూన్లు నవ్వులు పూయించాయి. తెలుగు భాషకు పూర్వ వైభవం తీసుకొద్దాం ... అమ్మ భాషను కాపాడుకుందాం .. , మాతృభాషతోనే మనోవికాసం... వంటి సందేశాత్మక వ్యంగ్య చిత్రాలను 84 మంది కార్టూనిస్టుల కార్టూన్లు ఈ ప్రదర్శనలో చోటు చేసుకున్నాయి.

సామాజిక ప్రయోజనం కలిగిన కార్టూన్లను చిత్రించిన కార్టూనిస్టుల ప్రతిభను వీక్షించిన వారు స్పందించి ఎంతగానో అభినందించారు. మరి కొంతమంది హాస్యప్రియులైతే కార్టూన్లతో సెల్ఫీలు తీసుకుని మురిసిపోయారు. నచ్చిన కార్టూన్లను సెల్ ఫోనులలో అక్కడికక్కడే స్కాన్ చేసుకుని హాస్యప్రియులకు, మిత్రులకు ఫార్వర్డ్ చేసినవారు ఎందరో కనిపించారు .

ఈ ప్రదర్శనను తిలకించడానికి కలకత్తా, బరంపురం వంటి సుదూర ప్రాంతాల నుండి రావడం విశేషం.

తెలుగు భాషపై మమకారంతో భాషా పరిరక్షణ ఉద్యమానికి సైనికుల్లా కదలాడిన వ్యంగ్య చిత్రకారులు మాతృభాషా ఉనికి కాపాడ టంలో కార్టూన్ల ద్వారా కర్తవ్య భోదన చేయడంలో సఫలీకృతులయ్యారనే చెప్పాలి.

మూడు రోజుల ఈ కార్టూన్ల ప్రదర్శనలో సుమారు 30 మందికి పైగా మన తెలుగు కార్టూనిస్టులు హాజరయ్యారు.

**కార్టూనిస్టు శేఖర్, రాజమండ్రి**

## విశాఖలో ఘనంగా నిర్వహించిన యన్ సి సి యఫ్ వారి కార్టూన్ ప్రదర్శన

**జ**నవరి12 నుండి 15 వరకు విశాఖపట్నం ఆంధ్రాయూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో జరిగిన సంక్రాంతి సంబరాలలో యన్.సి.సి.యఫ్ వారు కార్టూన్ల ప్రదర్శన ఏర్పాటుచేయడం జరిగినది. ఈ నాలుగురోజులు ఈ వేడుకలు చూడడానికి లక్షకుపైగా సందర్శకులు వచ్చారు. సుమారు ఐదువేలమంది ఈ స్టాల్‌ను సందర్శించారు. వచ్చినవారిలో చాలామంది వీడియో తీసుకోవడం, కొన్ని కార్టూన్లను ఫోటోలు తీసుకోవడం ఫ్రెండ్స్‌కి పంపుకోవడం చేశారు.

ఈ ప్రదర్శనలో హాస్యరసాన్ని,కార్టూన్లను ప్రోత్సహిస్తూ కార్టూన్లు నిత్యందొరికే వనరులయిన హాస్యానందం గురించి, గోతెలుగు.కాం గురించి బ్యానర్లను ప్రదర్శించి కార్టూన్లను అమితంగా ఇష్టపడే విజిటర్స్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది.

నభూతో నభవిష్యతిగా జరిగిన ఈ సంబరాలలో మన కార్టూనిస్టుల




స్టాల్‌కోసం అవకాశ మిచ్చిన గౌరవ రాజ్యసభసభ్యులు- **శ్రీ జి.వి.యల్ నరసింహారావుగారికి** హృదయపూర్వక కృతజ్ఞతలు.

**-లాల్ , విశాఖపట్నం**



# స్నేహితుడి శాపం

దమ్మవళం శ్రీనివాస్
9866534340

**నా ప్రాణ స్నేహితుడు ఆరుద్ర పెళ్ళి దగ్గరుండి చేసాను పోయిన ఏడాది.**
**అందుకు వాడు నామీద కక్ష పెట్టుకున్నాడు.**
**అందుకు కారణం నేను పెద్దలు చెప్పిన దాన్నినిజాయితీగా అమలు చేయడమే!**

వెయ్యి అబద్ధాలు ఆడి ఓ పెళ్ళి చేయమన్నారు పెద్దలు. వాడి పెళ్ళి చేసాక లెక్క చూసుకుంటే నేను ఆడింది సరిగ్గా తొమ్మిది వందల అబద్ధాలే! అయినా, ఇదంతా చేసింది వాడ్ని మోసగించాలని కాదు... పైగా నేను దుర్మార్గుడ్ని కూడా కాదు.


వాడికి అంటగట్టిన, సారీ... పెళ్ళి చేసిన పిల్ల మా సుదూరపు బంధువు. పాపం! ఆ పిల్లకి ఒక్క సద్గుణం కూడా లేదు... అతి గారాబం చేసినా బానే ఉండేదేమో, మరీ క్రమ శిక్షణతో పెంచేసరికి పెద్దయ్యాక పేట్రేగిపోయింది!... బాయ్‌ఫ్రెండ్స్‌ని పై దుస్తులు మార్చినంత తేలిగ్గా మార్చడం హాబీగా చేసుకుంది.

కొంతమంది మగాళ్ళు ఆమెను వంచిస్తే, ఆమె చాలామంది మగాళ్ళను దగా చేసింది. మందు, పేకాట, సిగరెట్ లాంటి వ్యసనాలే ఆమెకు బానిసగా మారినై! అలాంటి పిల్లను నాకిచ్చి చేయాలని వాళ్ళ నాన్న కోరిక.

ఆరుద్రగాడి దురదృష్టవశాత్తూ, మా నాన్న ఆ పిల్ల నాన్నకు కొంత మొండి బాకీ ఉన్నాడు. అందుకని నన్ను ఆ పిల్లని చేసుకోమని బలవంతం చేస్తే, పెద్దలు చెప్పిన వెయ్యి అబద్ధాల సూత్రం తొంభై శాతం పాటించి... మా ఆరుద్రకు ఆ పిల్లను కుదర్చాల్సి వచ్చింది.

ఇక అసలు విషయంలోకి దయచేస్తాను.

పెద్దలు చెప్పినట్టుగా పెళ్ళి చేసానన్న కృతజ్ఞత కూడా లేకుండా ఆరుద్రగాడు నన్ను బాగా తిట్టి, నాకు 'సరైన పెళ్ళాం ఛస్తే రాదు!' అని శాపం పెట్టాడు.




'ఈరోజుల్లో శాపాలు ఫలిస్తాయా తొక్క!' అని నేను దాన్ని తొక్కలో విషయంలా తీసి పారెయ్యలేదు. ఎందుకంటే, నా జాతకంలో నా ప్రాణ స్నేహితుడే నన్ను శపిస్తాడని ముందుగానే రాసి ఉంది.

అర్జెంటుగా కంగారుపడి శాపానికి విరుగుడు ఏంటని జ్యోతిష్కుడ్ని అడిగితే... జాలి, దయ కలిగిన పిల్లను వెదికి చేసుకొమ్మని చెప్పాడు. దయలేని పిల్లను చేసుకుంటే మటుకు నేను నానా అగచాట్లు పడి, నా మీదే నలుగురూ దయ చూపాల్సిన పరిస్థితి వస్తుంది అని పాట్ బద్దలు కొట్టేసాడు.

అంతే! నాలో భయం ఎంట్రీ సాంగేసుకుంది. నేను ఆరుద్రగాడ్ని ఓ ఇంటివాడ్ని చేయడానికి వెయ్యి అబద్ధాల సూత్రం పాటించినట్టు, నా దగ్గర కూడా వాడో లేక మరొకరో అదే దిక్కుమాలిన సూత్రం పాటిస్తే... నా గతి ఏంటని నన్ను నేను చొక్కా పట్టుకొని నిలదీసుకున్నాను.

యమ రిస్క్ అనిపించింది!

అందుకే, వచ్చిన పెళ్లి సంబంధాలన్నీ వొద్దు పొమ్మనసాగాను.

నా అంతట నేనే ఓ అమ్మాయిని వెదుక్కొని, ఆమెలో దయ ఇరుక్కు అని కళ్ళారా చూసిగానీ చేసుకోకూడదని కంకణం దొరక్క బ్రేస్లెట్ కట్టుకున్నాను. అయితే, అలాంటి అమ్మాయి ఊరంతా గూగుల్ చేసినా ఎక్కడా దొరకలేదు. ఇక నా బతుకు సోలో బతుకేనా అని ఏడుస్తూ పాటందుకునేలోగా కనబడింది ఆ పిల్ల!

పేరు కరుణ్మయి! ఆహా... పేరులోనే కరుణ కూడా ఉంది అని మనసులో ఎగిరి గంతేసాను!

కరుణ్మయి నా జీవితంలోకి అనుకోకుండా స్టెప్ వేసింది. ఇద్దరం కలిసి ఓ టేక్సీలో వెనక సీట్లో కూర్చొని కాసేపు ప్రయాణం చేసాం ఓ రోజు. అప్పుడే పరిచయమైంది.

ఆమె అతిలోక సౌందర్యవతి కాదు. సాదా సీదాగా కూడా ఉండదు. సింపుల్‌గా చెప్పాలంటే, అందానికి కేరాఫ్ రాంగ్ అడ్రస్‌లా ఉంది...కానీ, కట్టలు తెంచుకునే దయ కలిగిన వనితా స్త్రీ ఆమె!

దారిలో ఓ ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర మా కారు

చిరాగ్గా ఆగింది. రోడ్డుకు అవతల పక్క ఓ హోటల్ బయట ఓ అడుక్కునే ఆడది ఇంకో అడుక్కునే చిన్నపిల్లను కోప్పడుతూ కొడు తోంది.

ఆ దృశ్యం చూసి... కరుణ్మయి కన్నీటి పర్యంతమై పోయింది.

అది చూసి నేను చిగురుటాకులా కదిలి పోయాను!... ఎంతటి దయామయి! ఆమెనే మేరేజ్ ఆడాలని యాభై శాతం ఫిక్స్ అయ్యాను. ఆ తర్వాత మరో చోట, హాయిగా గుర్రుపెట్టి నిద్రపోతున్న ఓ కుక్కను రాయితో కొట్టి దాన్ని దూరంగా తరిమేసాడో మనిషి.

అది చూసి కరుణ్మయి కోపంగా బుసలు కొట్టడమే కాక బేగులోంచి కర్చీఫ్ తీసి కళ్ళు తుడుచుకుంది బాధగా.

నా మొహం కొత్త బేటరీ వేసిన టార్చ్ లైట్లా వెలిగిపోయింది! వందశాతం ఆ పిల్లే నా భార్య అనుకున్నాను సంతోషంగా.

ముందుగా తను దిగాల్సిన చోటు రావడం తో కారు దిగేసి టేక్సీ డ్రైవర్‌కి ఐదువందల నోటు ఇచ్చింది. పాపం ఆ ముసలి డ్రైవర్ దగ్గర చిల్లర లేదు. కనీసం నా దగ్గర ఉందేమో అని కూడా అడక్కుండా... చిల్లర ఉంచేసు కొమ్మని చెప్పి వెళ్ళిపోయింది!


నోటమాట రాలేదు డ్రైవర్‌కి... నాక్కూడా! మూడొందల బిల్లుకి రెండొందలు టిప్పుగా ఇవ్వడమనేది అసలు టిప్పుసుల్తాను కూడా ఎప్పుడూ చేసుండడు!

ఇక ఆ పిల్లే నాకు తిరుగులేని అర్ధాంగి అని నూట యాభై శాతం అనేసుకొని ఇంట్లో కూడా బ్రేకింగ్ న్యూస్ స్క్రోల్ చేసాను!

మొదటిసారి కరుణ్మయిని చూసి ఇంట్లో వాళ్ళు దిగ్భ్రాంతికి గురై... పిల్లేంటి ఇలా ఉంది అని నన్ను చొక్కా పట్టుకొని లాగుతూ అడి గినా... గింజుకున్నా పట్టించుకోలేదు.

'ప్రేమ గుడ్డిది అని తెలుసుకానీ మరీ ఇంతా' అని అంతా వాపోయారు.

పకపకా నవ్వి ఊరుకున్నాను.



ఆ తర్వాత మా పెళ్లి యమ స్పీడుగా జరిగిపోయింది.

ఆరుద్రగాడి శాపం తగలకుండా బయట పడ్డానని పండగ చేసుకున్నాను.

ఆ క్షణం నాకు తెలీదు నేను చేసింది ఎంత పచ్చి బ్లండరో!

✦✦✦

మా మొదటి రాత్రి...

"నాలో మీకు నచ్చింది ఏంటండి?" సిగ్గుతో కొండచిలువలా మెలికలు తిరుగుతూ అడిగింది కరుణ్మయి.

"దయ!... కేవలం దయే!" చెప్పాను నిజాయితీగా.

నిర్ఘాంతపోయినట్టుగా మొహం పెట్టింది.

"చాలా అరుదుగా కూడా ఉండదు చాలా మంది దగ్గర..." చెప్పాను ఆమెను దగ్గరకు తీసుకుంటూ.

"అర్థమైంది! నాక్కూడా దయ చాలా ఇష్టం. చాలా అరుదైన బ్రీడ్ అది. మీరన్నది నిజమే!" చెప్పంది సంతోషంగా.


ఎక్కడో ఏదో సింక్ అవ్వనట్టుగా అనిపించింది.

"బ్రీడ్ అంటావేంటి? అదేదో కుక్కలాగా?"

"అవునండి! మా కుక్క పేరు దయ... ఆ బ్రీడ్ చాలా అరుదైంది."

పకపక నవ్వుతూ అన్నాను–

"నేను చెప్పింది మీ కుక్క గురించి కాదు. నీలో ఉన్న దయ, జాలి, కరుణ గురించి!"




"అలాంటి లక్షణాలు నాకు తెలిసి నాకేమీ లేవే?... పైగా, నేను యమ ఆసక్తిగా చూసే క్రైమ్, హారర్ సినిమాలు చూసి... లేదా నేను అమితంగా తినే నాన్‌వెజ్ వంటకాలు చూసి... నాది చాలా క్రూర స్వభావం... అని మా బంధువులు ఆటపట్టిస్తూంటారు..." ఆశ్చర్యంగా చెప్పింది.

అర్జెంటుగా దిగ్భ్రాంతికి లోనవ్వబోతూ...

ఎందుకైనా మంచిదని ఓ క్షణం ఆగాను.

ఆమెలోని దయామూర్తిని నేను కళ్ళారా చూసి కదా పెళ్ళికి తొందరపడ్డది... నా కళ్ళు నన్ను చచ్చినా దగా చేయవు. మరి ఇదేంటిది?

"జోకులు ఆపు!... అర్థమయ్యేలోపు గుండె పోటుతో పోయేలా ఉన్నాను... నీలో కరుణ లేకపోతే ఆ రోజు హోటల్ బయట అడుక్కునే చిన్నపిల్లని మరో అడుక్కునేది కొడుతూంటే ఎందుకలా బాధ పడ్డావు?... అది చూసే నీలో కట్టలు తెంచుకునే దయ ఉందని... యాభై శాతం ఫిక్స్ అయ్యాను."

కొద్దిగా ఆశ్చర్యపోయి, జరిగింది గుర్తుకు తెచ్చుకోసాగింది కరుణ్మయి.

నరాలు పటపటా తెగిపోయేంత ఉత్కంఠతో ఆమె వైపు దీనంగా చూడసాగాను.

నా భవిష్యత్తు అంతా ఆమె చెప్పబోయే జవాబులోనే ఉంది!

మనసులో దేవుడికి సాష్టాంగ ప్రణామం కూడా చేసాను.

"త్వరగా చెప్పు! ఇక్కడ టెన్షన్‌తో పోయేలా ఉన్నాను." అసహనంగా అన్నాను.


"గుర్తొచ్చింది! చెబుతాను... ఆరోజు నేను చూసింది హోటల్ బయట ఉన్న అడుక్కునే వాళ్ళను కాదు!"

"మరి?"

"నేను చూసింది హోటల్ వైపు! అక్కడ చేసే మటన్ బిర్యానీ అంటే నాకు చాలా ఇష్టం. నాలుక కోసేసుకుంటాను."

"మరి దానికి ఏడ్చి చావడం ఎందుకు?"

"అది ఏడవటం కాదండీ... అదేదో కంటి జబ్బు వల్ల కంట్లో నీరు వచ్చేది. కర్చీఫ్ పెట్టి తుడుచుకోవాల్సి వచ్చింది మాటిమాటికీ. ఆ మర్నాడే డాక్టర్‌ను కలిసి మందులు కూడా తీసుకున్నాను."



ఊపిరి ఆగినంత పనైంది నాకు!

గట్టిగా శ్వాస తీసుకున్నాను ఎందుకైనా మంచిదని.

నేను అనుకున్నంత దయ లేకపోయినా, కొద్దో గొప్పో ఉండే ఉంటుంది అని ఆశగా అనుకుంటూ అడిగాను–

“మరి ఆ నిద్రపోతున్న కుక్కను కొట్టిన మనిషి వైపు ఎందుకంత కోపంగా చూసావు?”

“నాకు వీధి కుక్కలంటే చిరాకు. చిన్నప్పుడు మా తమ్ముడ్ని ఓ కుక్క కరిచింది కూడా... ఆ రోజు మీరు గమనించి ఉండరు... కాస్త దూరంగా ఓ మునిసిపల్ బండి కుక్కల్ని పట్టు కోడానికి వస్తోంది. ఆ మనిషెవరో ఆ కుక్క మీద జాలిపడి, అది మునిసిపాలిటీ వారికి దొరికిపోకుండా దాన్ని కొట్టి అక్కడనుంచి తరిమేసాడు.

కుక్క తప్పించుకునేలా చేసాడనే నాకతని మీద కోపం వచ్చింది. నిజానికి మీరన్న దయ ఆ మనిషికి పుష్కలంగా ఉంది.”

“వామ్మో!... ఎంత పని జరిగింది! మరి ఆ టేక్సీ డ్రైవర్‌కి మూడొందలు ఇవ్వాల్సింది ఐదొందలు ఎందుకిచ్చావ్?... ఏదో పెద్ద దాన కర్ణుడి కజిన్‌సిస్టర్‌లాగా?” ఉక్రోషం ఉట్టి పడేలా అడిగాను.


“నేనిచ్చిన ఐదొందలు దొంగ నోటండీ! ఎక్కడో దొరికింది. ఎవరూ తీసుకోవడంలేదు. పాపం ఆ ముసలయాన చూసుకోకుండా తీసే సుకున్నాడు. ఎక్కడ గుర్తుపట్టి వెనక్కి ఇచ్చే స్తాడేమో అని చిల్లర ఉంచేసుకోమని గబగబా అక్కడ్నుంచి వెళ్ళిపోయాను... అదీ మరి నా తెలివి!” గర్వంగా చెప్పింది.


నోటమాట రాలేదు నాకు!... ఆరుద్రగాడి శాపం డిస్కౌంట్ లేకుండా ఫలించిందని... అర్థమై పిచ్చెక్కినట్టైంది...


జుట్టు పీక్కోవాలో లేక గుడ్డలు చింపుకో వాలో వెంటనే తేల్చుకోలేక మంచం మీద కూలబడిపోయాను!



## మోడ్రన్ ప్రేమలు











# నెల నెలా నవ్వుల వెన్నెల

ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు ప్రతి నెలా ఒక అంశం మీద హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.

## ఈ నెల అంశం- ఫిబ్రవరి-14















# మక్కీకి మక్కీ

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

తర్కారావ్ కాస్త గొంతు సవరించుకుని- "ఏవయ్యా రామారావ్, ఆఫీసులో కొండంత పెయింట్ పని పెట్టుకుని, నిన్న హఠాత్తుగా అలా చెప్పా పెట్టకుండా నీ కొంపకి వెళ్ళిపోతావా?... ఓనర్ గారు వచ్చి... సగం పెయింట్ చేసిన గోడని చూసి నాతో గొడవకి దిగారు. సర్ది చెప్పలేక సచ్చిపోయానంటే నమ్ము... ఏదో సామెత చెప్పినట్టు, మంచోడు, మంచోడు అంటే, మంచం కింద దూరి కితకితలు పెట్టాడట నీలాంటోడే వెనకటికి. ఏదో నీకు నాలుగు డబ్బులు వస్తాయని నేన్నీకు ఈ పని ఇప్పిస్తే, నాకు నాలుగు చివాట్లు పెట్టే పని చేస్తావా? అయినా అంత అర్జెంట్‌గా వెళ్ళిపోవాల్సిన పని ఏంటి?" నిలదీసాడు శేఖరం అసహనంగా.

దానికి రామారావ్ బిక్కమొహం వేసుకుని... కుక్కిన పేనులా వినయంగా- "అదేంటి సార్! అలా అంటారు. మీరేగా నన్ను వెళ్ళిపో అన్నారు. అందుకే, ఇంటికెళ్ళి భోజనం చేసి, మా పెయింట్ షాపులో కూర్చున్నాను!" చెప్పాడు అయోమయంగా చూస్తూ.

అతని మాటలు వింటూనే అసహనం తెచ్చుకున్న శేఖరం...

"ఏవిటేవిటీ!... నేను నిన్ను వెళ్ళిపో అని అన్నానా! అసలు మతి ఉండే మాట్లాడుతున్నావా? లేక ఉదయాన్నే మందు తాగి వచ్చావా?" గయ్ మన్నాడు.

ఆ మాటలకి బిక్కచచ్చిపోయి- "అదేంటి సార్... ఇలా ప్లేటు తిప్పే సారు! మీరు నిన్న మీ అసిస్టెంట్‌తో మాట్లాడుతుండగా నేను వచ్చినపుడు, మీరు నన్ను, వెళ్ళి నీ వ్యాపారం చూసుకో అన్నారు... సరే ఎందుకైనా మంచిదని నాలుగు అడుగులు వేసాక, మరోసారి ఆగి వెనక్కి తిరిగి మరీ మిమ్మల్ని అడిగితే... మళ్ళీ మరింతో కోపంతో రెచ్చిపోయి అదే చెప్పారు... సరే అని వెళ్ళిపోయాను! తప్పా చెప్పండి!" అడిగాడు రామారావ్, జాలిగా మొహం పెట్టి చూస్తూ

ఇలా కాదని శేఖరం, అతని పక్కనే ఉన్న అసిస్టెంట్‌తో-

"నేను నిన్న ఈ రామారావ్‌తో అలా అన్నానా?" అడిగాడు కోపంగా చూస్తూ.

అతను బెదురుగా చూస్తూ- "మీ వరకూ అనలేనట్టు సార్, కానీ అతని వరకూ అన్నట్టు అర్థం చేసుకున్నాడు సార్!..." అని అసలు విషయం వివరంగా చెప్పడంతో, శేఖరం నవ్వేసి... "ఓ అదా ఇబ్బంది! ఈ సారి మన భాషలో చెప్తాలే!" అన్నాడు ప్రశాంతంగా.

ఇప్పుడు చెప్పు సుబ్బారావ్! అతని అసిస్టెంట్ చెప్పిన ప్రకారం, అతను ఏం చెప్తే పెయింటర్ రామారావ్ ఇంకోలా అర్థం చేసుకుని ఇంటికి వెళ్ళిపోయుంటాడు?" అడిగాడు తర్కారావ్.


"సింపుల్ సార్! ఆఫీసు ఎగ్గొట్టడానికి వాళ్లిద్దరూ కలిసి అనని దానిని అన్నట్టుగా సృష్టించి ఉంటారు. అంతేనా సార్?" అడిగాడు వినయంగా.

"కాదు తమరి బొంద! శేఖరం అతని అసిస్టెంట్ పై కోప్పడుతున్నపుడే... రామారావ్ వచ్చి ఏవైంది అని శేఖరాన్ని అడిగాడు. కోపంలో ఉన్న శేఖరం, 'గో అండ్ సి యువర్ బిజినెస్!' అన్నాడు.



ఇంగ్లీషు అంతంత మాత్రం తెలిసిన పెయింటర్ రామారావ్, గో అండ్ సి అంటే వెళ్ళి మరియు చూసుకో, యువర్ బిజినెస్ అంటే నీ వ్యాపారం, మొత్తంగా, వెళ్ళి మరియు చూసుకో నీ వ్యాపారం అని మక్కికి మక్కి అనువదించుకుని... అతని పెయింట్ షాప్‌కి వెళ్ళి వ్యాపారం చూసుకున్నాడు. అదీ జరిగింది. నువ్వు కనీసం దగ్గరగా కూడా చెప్పలేకపోయావు కనుక ఈ సారి కూడా నీ జీతం పెంచడం జరగదు!" అని తర్కారావు చెప్పగానే...

"మీ తర్కం మీదే కానీ... నా తరపు అర్థం చేసుకోరు కదా!" అనుకుంటూ అక్కడ్నుంచి వెళ్లిపోయాడు సుబ్బారావ్.






**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది. ఆమె పెట్టే ఇబ్బందులు భరించలేక ఆమెని విడుదల చేస్తాడు ఓలె.

ఇందునాన్న తెలంగాణ అబ్బాయికే యిచ్చి ఇందు పెళ్ళి చేయాలను కుంటుంటాడు. ఇందు, ఆంధ్ర కుర్రాడు చందుని ఇష్టపడుతుంది. ఒక షాపింగ్‌కాంప్లెక్స్‌లో ఇందు, చందు కలుస్తారు.... **ఇప్పుడు...**

**"అతడు ఇందును ఫాలో ఔతున్నది కేవలం ప్రేమ ప్రేమ అని కాదు! బహుశా ఆ 56వజ్రలున్న నెక్లెస్ ఇందు ఇంట్లో ఉందని అనుకుంటున్నాడేమో?... ఆఁ... నాకిప్పుడు కొంచం క్లారిటీ వస్తోంది. మొన్నామధ్య కిడ్నాపులు అయ్యాయి కదా! అది ఇందు కోసం ప్లాన్ చేస్తే, ఏదో తేడా జరిగి... రచన కిడ్నాప్ అయ్యింది. ఆ సుబ్బుగాడు ఇందు ఇంటికి కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాడంటే...ఆ నెక్లెస్ గురించే అయ్యుంటుంది!" అన్నాడు చందు.**

రామం, చందు ఆలోచనను మెచ్చుకుంటూ..."కరెక్టే అనిపిస్తోంది! ఇప్పుడేం చేద్దాం?" అన్నాడు.

"విషయం వెంటనే మీ నాన్నకు చెప్పాలి..." అన్నాడు చందు.

"ఇంటికి వెళ్ళగానే చెప్తాను... నాన్న ఇప్పుడు బిజీగా ఉంటారు!" అంది.

"ఆ సుబ్బుగాడు ఏదో గూడుపుఠాణి చేస్తున్నాడు... జాగ్రత్తగా ఉండాలి!"అన్నాడు చందు.

వెయిటర్ బిల్లు తెచ్చి ఇచ్చాడు. చందు బిల్ పే చేసాడు.

"మీరు ఒంటరిగా ఇంటికి వెళ్లొద్దు! నేనూ ఇంటిదాకా తోడుగా వస్తాను." అన్నాడు చందు.

"కాబోయే పెళ్ళాం సెక్యూరిటీ ఇప్పట్నుండే ఆలోచిస్తున్నాడు." అని జోక్ పేల్చాడు రామం.

రచన, రామం కాలిని కసక్కున తొక్కింది.

రామం, రచన తమ కారులో తమ ఇంటికి వెళ్ళారు. ఇందు, చందు, ఇందు కారులో ఇందు ఇంటికి వెళ్ళారు. ఇంటి గేటు ముందు ఒక చిన్న పాలిథీన్ కవర్‌లో ఒక కాగితం ఉంది.

ఇద్దరు ఆత్రంగా ఆ కాగితాన్ని తెరిచి చూశారు- "ఇందు! మీ అమ్మ సంజీవిని, కిడ్నాప్ చేసాం. మా ఫోన్‌కాల్ కోసం వెయిట్ చెయ్యి!" అని రాసి ఉంది.

ఇందు, చందు మొహామొహాలు చూసుకున్నారు.

రాఘవరావు ఇంట్లో... చందు, ఇందు, రాఘవరావు ఉన్నారు.

"చూడవయ్యా కాదు! నాకు న్యూయార్క్ లో ఏ పనీ లేదు. నేనెందుకు పోవాలి? పైగా, పైసల్ దండగ!" అన్నాడు రాఘవరావు.

"ఆన్సర్ చెప్తా! కాని ఈ కాదు ఏంటండి?" అడిగాడు చందు.

"కాదు అంటే...కాబోయే అల్లుడుకు షార్ట్ కట్ అన్నమాట!... ఎలా ఉంది?" అన్నాడు రాఘవరావు.

"వల్లకాడులా ఉంది...!" అన్నాడు చందు.

"ఇంకా నువ్వు అల్లుడివి కాలేదు కదా! మరి ఏం పిలవను?"

"చందు అని పిలవండి చాలు!... ఇక ఆ సుబ్బుగాడిని నమ్మించడానికి మీరు న్యూ యార్క్ వెళ్ళి తీరాల్సిందే!" అన్నాడు చందు, రాఘవరావుతో.

సరేనన్నట్లు తలూపాడు రాఘవరావు.

"న్యూయార్క్‌లో దిగాక, సూట్‌కేసు చేతు ల్లోనే పట్టుకొని ఏదైనా ఒక పెద్ద నగల దుకా ణానికి వెళ్ళి, టైం పాస్ కోసం అన్నట్లు అక్కడ కొన్ని నగలు చూసి, ఆ తర్వాత మీ హోటల్‌కు వెళ్లండి. రాత్రి ఒక క్యాబ్ ఎక్కి... ఓ చోట దిగండి. ఆ తర్వాత, మరో క్యాబ్ ఎక్కి ఇంకో చోట దిగండి. కాసేపు రోడ్ల మీద తిరిగి, హోటల్‌కు వెళ్లిపోండి. రేపు ఉదయం బయల్దేరి రండి!" వివరంగా చెప్పాడు చందు.

"కానీ పైసల్ దండగ వ్యవహారం కదా! ఓ బుర్ఖా కొనుక్కు రండి. ఎయిర్‌పోర్ట్ బాత్ రూం లోకి వెళ్లి, బుర్కాలోకి మారతాను. ఆ తర్వాత, నేను మీతో రాకుండా... వేరే కారెక్కి, ఇక్కడే హ్యూస్టన్‌లోని నా దోస్తు ఇంటికి వెళ్లి పోతాను." అన్నాడు రాఘవరావు.

"ప్లాన్ బాగుంది కానీ... ఆ సుబ్బుగాడి దోస్తులు ఎవరైనా న్యూయార్క్‌లో ఉంటే... మీర సలు న్యూయార్క్ వచ్చారో లేదో కనుక్కుం టాడు. మీరు న్యూయార్క్ వెళ్లలేదని తెలిస్తే, అత్తయ్య ప్రాణాలకే ముప్పు!" అన్నాడు చందు.

"అత్తయ్యా?! అత్తయ్యేవరు?..."అన్నాడు రాఘవరావు.


"అబ్బ! మీ భార్య, నాకు అమ్మ...చందుకు అత్తయ్యే కద నాన్నా!" అంది ఇందు.


"ఓహో...అలా వచ్చాడా!... కానీ ఎందుకో పైసల్ దండగా అనిపిస్తోందమ్మా!" అన్నాడు రాఘవరావు.

"అబ్బా! ఇప్పుడు ఈ విమానం టికెట్ ధర, అక్కడ ఒక రోజు హోటల్ డబ్బు...సేవ్ చేసి ఏం చేస్తారు చెప్పండి? ఓ పెద్ద కంపెనీలో వైస్ ప్రెసిడెంట్ మీరు! పైసల్, పైసల్ అంటా రేంటి?" విసుగ్గా అన్నాడు రామం.

"ఆడపిల్ల తండ్రిని నాయనా! నీకేం తెలుసు మా బాధలు. నీకూ రేపు ఓ ఆడ పిల్ల పుడితే... అప్పుడు తెలుస్తుంది!"అన్నాడు రాఘవరావు.

"రొటీన్..ముతక డైలాగ్! మీ ఆడపిల్ల పెళ్లి






చందుతో సెటిల్ అయినట్లే కదా? కట్నం అడగడు కదా! ఇంకేంటి ప్రాబ్లం?"అన్నాడు రామం.

"ఊకే పైసల్ పైసల్ అని చావగొట్టకండి! వెళ్ళి ఫ్లైట్ ఎక్కండి!"అంది రచన సీరియస్‌గా.

ఇక తప్పదన్నట్లుగా, సరేనని తలూపి... రాఘవరావు, బయలుదేరాడు రాఘవరావు.

"మీ నాన్న మరీ పిసినారి అని అనుకో లేదు!" అన్నాడు చందు.

ఇందు నవ్వి–"మా నాన్న పిసినారి కాదు. ఆయన న్యూయార్క్ ఎందుకు వెళ్లనంటున్నాడో నాకు తెలుసు అంది.

"ఎందుకు? కొంపదీసి, న్యూయార్క్‌లో ఏ తెలుగోడి దగ్గరో అప్పు చేసి ఎగ్గొట్టి, పారి పోయి హ్యూస్టన్ వచ్చి సెటిల్ అయ్యారా?" అన్నాడు రామం.

"ఆయన మాజీ ప్రేయసి ఎవరైనా న్యూయా ర్క్‌లో ఉన్నారా? ఆవిడ, వేరే వ్యక్తిని చేస్కొని... ఈయనను భగ్న ప్రేమికుడిలా మిగిల్చారా?" అన్నాడు చందు.

"న్యూయార్క్‌లో కారు స్పీడ్‌గా నడుపు తుంటే, ఎప్పుడైనా మీ నాయనను పోలీసోళ్ళు పట్టుకొని మస్తు పైసల్ ఫైన్ వేశింద్రా?"అంది రచన.

ఇందు నవ్వుతూ,"మీ ముగ్గురూ మీకు మీరే సాటి! ఒక్కరు తగ్గరా! మీరు చెప్పే ఏ కారణమూ కాదు!" అంది ఇందు.

"మరి?" అన్నారు ముగ్గురూ ముక్త కంఠంతో.

"మా నాన్న హ్యూస్టన్ తెలంగాణ సంఘానికి ప్రెసిడెంట్ అన్న విషయం మీకు తెలుసు కదా!... రెండేళ్ళ క్రితం, బతుకమ్మ సంబరాల ప్రోగ్రాం కోసం ఓ తెలంగాణ జానపద సింగర్‌ను పిలి పించారు. అయితే, ఆ సింగర్‌కు ఫ్లైట్ టికెట్ బుకింగ్ విషయంలో న్యూయార్క్ లో ఉన్న తెలంగాణా సంఘం వాళ్లకు, మా నాన్నకు ఏదో గొడవ వచ్చింది! అప్పటి నుండి, మా నాయనకు న్యూ యార్క్ వెళ్ళాలంటే చిరాకు! న్యూయార్క్ వైపు తిరిగి, కనీసం ఉమ్మేయను అని చాలా సార్లు శపథం చేసారు మా నాన్న. అలాంటిది, మీరేమో అమెరికాలో ఇక ఏ ఊళ్లూ లేనట్లు, ఆ వజ్రాల నగ, న్యూయార్క్‌లో ఉందని కిడ్నాపర్ గాళ్లకు మెసేజ్ వెళ్ళేలా చేసి మరీ, మా నాన్నను న్యూయార్క్ విమానం ఎక్కిస్తున్నారు!" అంది ఇందు.

"ఓస్ ఇంతేనా!"అన్నారు ముగ్గురూ ముక్త కంఠంతో.

"మరి! అసలు ఇక్కడ అమెరికాలో కనీసం వంద దాకా తెలుగు సంఘాలు, తెలంగాణ సంఘాలు ఉంటాయి! అసలు ఆ సంఘాలలో ఏం జరుగుతుందో తెలుసుకోకుండా, కావా ల్సిన రుసుము కట్టి, ఏ కార్యక్రమమో పెట్టిన పుడు, నీట్‌గా తయారయ్యి, సైలెంట్‌గా వెళ్లి, తిని, ప్రోగ్రాములు చూసి వచ్చే మీలాంటి వాళ్ళకు ఏమీ తెలియదు కానీ, అబ్బో చాలా పాలిటిక్స్!" అంది ఇందు నవ్వుతూ.

"అమ్మో!... వద్దు తల్లి...అవన్నీ మాకు చెప్పకు!" అంది రచన.

"అయినా...నిఖార్సైన తెలుగోడంటే, పాలిటిక్స్ మాట్లాడనైనా మాట్లాడాలి, లేదా పాలిటిక్స్ చేయాలి! లేకపోతే పొద్దు గడవదు!" అన్నాడు రామం నవ్వుతూ.

"మన పెళ్లి అయ్యాక, ఈ పాలిటిక్స్ లోకి నన్ను దింపడు కదా మీ నాన్న!" అన్నాడు చందు దీనంగా మొహం పెట్టి.

"నన్ను చేసుకున్నాక తప్పుతుందా!" అంది ఇందు.

చందు, ఏడుపు మొహం పెట్టాడు.

రామం, రచన..చందును చూసి నవ్వు కున్నారు.


✦✦✦

సుబ్బు, మీసాల వీసాచారి ఇద్దరు... పార్కులో ఓ పెద్ద చెట్టు కింద ఉన్న ఐరన్ బెంచీ మీద కూర్చొని ఉన్నారు.

"ఇక మీటింగ్ స్టార్ట్ చేద్దామా?..." అన్నాడు సుబ్బు.

"ఏంటయ్యా బొత్తిగా లోబడ్జెట్‌లో పని

సమర్పించు కార్టూన్




# కా.కా.క.క.
## (కాకతాళీయ కార్టూన్ల కథా కమామీషు)



**ఒ**కే కార్టూన్ని పదిమంది కార్టూనిస్టులు కొద్ది మార్పులతో గీయడం జరుగుతుంది. చాలామంది అది 'కాపీ' కార్టూను కదా అనుకుంటారు. అలా అనుకోవడానికి వీలు లేదు. ఎందుకంటే ఒకే ఐడియా ఇద్దరు ముగ్గురు కార్టూనిస్టులకు రావడం సహజమే! అది 'కాకతాళీయం' మాత్రమే! **కాకతాళీయంగా గీసిన కార్టూన్లకు ఉదాహరణ ఈ శీర్షిక!** ఎవరు ముందు గీసారు? ఎవరు వెనుక గీసారు? అని కాకుండా ఇద్దరు కార్టూనిస్టులు ఒకే ఐడియాని ఎలా ప్రజెంట్ చేశారో తెలియ జేయడమే ఈ శీర్షిక ఉద్దేశం!




కానిస్తున్నావ్! విలన్స్ అంటే ఎలాంటి ప్రదేశాలలో మాట్లాడుకోవాలి! 1980ల సినిమాల్లో లాగా ఓ పెద్ద డెన్‌లో కూర్చొని, ఏ జయ మాలిని డాన్సో చూస్తూ మాట్లాడుకోవాలి... లేదూ 1990లలో లాగా, క్లబ్బులో కూర్చొని పైపు తాగుతూ, ఏ సిల్క్‌స్మిత డాన్సో ఆస్వాదిస్తూ మాట్లాడుకోవాలి. లేదూ 2000 లలో లాగా, సీమ సెటప్పు రేంజ్‌లో పెద్ద బంగళాలో కూర్చొని, నలభై మంది తెల్ల చొక్కాలు, తెల్ల పంచెలున్న గ్యాంగు మధ్యలో కూర్చొని ముచ్చటించుకోవాలి! లేదూ 2010 లో లాగా, నల్ల సూట్లు నల్ల కళ్ళద్దాలు పెట్టుకొని, చుట్టూ సూట్లలో ఉండే యాభైమంది గ్యాంగు మధ్యలో ఏ టకీలానో తాగుతూ, ఇంగ్లీష్‌లో మాట్లాడుకోవాలి. మరీ ఇలా చీపుగా చెట్టు కింద, సగం తుప్పుపట్టిన ఐరన్ బెంచీ మీద కూర్చొని, ఇంట్లో వేయించుకొని పొట్లంగట్టి తెచ్చుకున్న పల్లీలు తింటూ... అబ్బే ఏం బాలేదయ్యా!" అన్నాడు మీసాల వీసాచారి.

సుబ్బుకు వొళ్ళు మండినా తమాయించుకొని... "మనం విలన్స్ కాదు!" అన్నాడు.

"మరి? కిడ్నాపులు చేయిస్తూ, వజ్రాల నగ కొట్టేయడం కోసం బెదిరిస్తూ...ఇలాంటి పనులను చేసే మనల్ని ఏమంటారు? విలనీయులు అనే అంటుంది...సభ్యసమాజం!" అన్నాడు వీసాచారి.

"అబ్బా! మీకు టెక్నికల్ నాలెడ్జ్ ఎక్కువ, లోకజ్ఞానం తక్కువ. అయినా సరే... మనల్ని మనం విలనీయులు అనుకోకూడదు! దొరకనంత వరకు ఎవరూ విలన్ కాదు!" అన్నాడు సుబ్బు.

వీసాచారి, దిక్కులు చూస్తూ, రెండు పల్లీలు నోట్లో వేసుకున్నాడు.

"సరే లెండి! ఆ 56 వజ్రాల నగ, మన చేతికి రానివ్వండి. ఒక పెద్ద బంగళాలో డెన్ను కట్టించి, దాని మధ్యలో క్లబ్బు పెట్టించి, అక్కడ మీరు అడిగిన డాన్సులు, పొగాకు పైపులు, రిచ్ సెటప్పు ఏర్పాటు చేయిస్తా!" అన్నాడు సుబ్బు.


"సరే! విషయం చెప్పు." అన్నాడు వీసాచారి పల్లీలు తింటూ.

"ఆ రాఘవరావు, వజ్రాల నగ తీసుకురావడానికి, న్యూయార్క్‌కు వెళ్ళాడు. నగను తీసుకొచ్చిన తరవాత, దాన్ని పెట్టించాల్సిన ప్లేస్ మార్చాలి. సంజీవని మన చేతుల్లో ఉంది కాబట్టి, పోలీసులను తీసుకొచ్చే సాహసం చెయ్యరు! ..." **(సశేషం)**



# పదానందం -7

కూర్పు: పోపూరి విశ్వనాథ్, 9133197111



| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ■ | 3 | 4 | ■ |
| | ■ | | ■ | 5 | ■ | 6 | 7 |
| ■ | 8 | | | | | ■ | |
| 9 | ■ | | ■ | | ■ | 10 | |
| 11 | 12 | ■ | 13 | | 14 | ■ | |
| ■ | 15 | | | ■ | 16 | | |
| ■ | | ■ | 17 | | | ■ | ■ |
| 18 | | | | ■ | 19 | | |

**ఆధారాలు:**

**అడ్డం:**

1. వెక్కిరింత, వేళాకోళం (4)
3. ఇది పడటమంటే నిరుత్సాహ పడటం (2)
6. ఓటమి, అవమానం (2)
8. కష్టం మీద కష్టం వస్తే గోరుచుట్టు మీద ..................అంటారు (5)
10. భూస్వామి, ప్రభువు (2)
11. అసలుకంటే తిరగబడ్డ ఇది తీపిట (2)
13. భ్రమ, అవాస్తవం (3)
15. అతిపెద్ద ఎడారి (3)
16. చందా (3)
17. రుచిగా లేకుంటే ఇలా అంటారు (3)
18. బంధుత్వం (4)
19. శాకిని తోటి పిశాచి (3)

**నిలువు**

1. కొంతమందికి వేపకాయంత ఉండేది (2)
2. రెక్కలచాకిరీ (4)
4. ఇదిలేనిదే ఏవ్యాపారమూ సాగదు (2)
5. అతిత్వరలో, ఎప్పుడైనా అనడం వాడుక భాషలో... (4)
7. అయోమయం, అనిశ్చితి (5)
9. ఒక సమూహ ఆటలో మధ్య లేదు (2)
12. వాగుడుకాయని ఈపక్షి అంటారు (4)
13. శాంతిభద్రతలు నశించిన పరిస్థితి (4)
14. చెదరిపోయిన 'తొందరపాటుతో కూడిన సంభ్రమం' (4)

సమాధానం వచ్చే సంచికలో...

**గత సంచిక సమాధానం**


| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| గో[1] | బ్బె | మ్మ[2] | లు | ■ | ప[3] | ల్ల | వి[4] |
| ర్రె | ■ | ల్లు | ■ | ప[5] | ■ | ■ | క |
| తో[6] | లు | బొ | మ్మ | లా | ట | ■ | ట |
| క | ■ | రి | ■ | య | ■ | ■ | క |
| ■ | మే[7] | ■ | ద[8] | నం | కా | వే[9] | వి |
| గ[10] | డ | స[11] | రి | ■ | ■ | ప | ■ |
| స్తీ | ■ | రు | ■ | పం[12] | రూ | పు | అ |
| ■ | అ[13] | వ | న | తం | ■ | ల్ల | ■ |

ఇంటిల్లిపాదినీ నవ్వించే పని పెట్టుకున్న
ఏకైక తెలుగు హాస్య మాస పత్రిక
హాస్యానందం
మనోవికాసానికి మందు
ఆనందం!...
హాస్యానందంతో
ఇది సాధ్యం!
చందాదారులుగా చేరండి.




Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P


# మీ ఆనందం కోసం మరో 4 కార్టూన్ పుస్తకాలు





వెల: రూ.150/-
వివరాలకు- 9848992433




వెల: రూ.150/-
వివరాలకు- 9989202153





వెల: రూ.150/-
వివరాలకు- 8686577793




వెల: రూ.100/-
వివరాలకు- 8985226622

4 పుస్తకాలు ఒకే సారి కొంటే
రూ. 450/- మాత్రమే! పోస్టల్ చార్జీలు ఫ్రీ!
వివరాలకు- 9848992433 సంప్రదించండి!

Hasyanandam January-2024. RNI No. APTEL 08387/01/1/2003-TC



చవకబారు వస్తువులు విలువైనవి
కావు...
విలువైన వస్తువులు చవకగా
ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548